## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 202 | శనివారం, ఫిబ్రవరి 22, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


Save Farmers



## నాడు వైఎస్సార్, జగన్ నీళ్లు తీసుకెళ్తుంటే ఊడిగం చేశారు

### పాలమూరు జిల్లా ప్రాజెక్టులను ఎండబెట్టిన పాపం బీఆర్ఎస్‌దే

### తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి మండిపాటు

నాగర్ కర్నూల్ / నారాయణపేట: ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడు పొక్క 4 వేల క్యూసెక్కుల నుంచి 40 వేల క్యూసెక్కులకు పెంచితే ఆయనకు ఊడిగం చేసి.. చెప్పులు మోసి.. కృష్ణా నది జలాలను రాయలసీమకు తరలించడానికి అనుమతించిన సన్నాసి చంద్రశేఖరరావు అని తెలంగాణ సీఎంరేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే హారతి ఇచ్చింది నువ్వు కాదా.. ఆనాడు మంత్రి వర్గంలో నీ మంత్రులు లేరా.. హరీశ్ రావు ఆ మంత్రి వర్గంలో మంత్రి కాదా.. సమాధానం చెప్పాలని నిలదీశారు. ఆయన కుమారుడు జగన్‌సీఎం అయ్యాక, ప్రజల స్వేదంతో నిర్మించిన ఇదే ప్రగతి భవన్ అధికారిక నివాసానికి పిలిపించి పంచభక్ష్య పరమాన్నాలు పెట్టి.. ఆరు గంటలు చర్చించి రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పథకం రచించింది నువ్వు కాదా.. ఇది ద్రోహం కాదా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ నీళ్ల కోసమైతే తెలంగాణ తెచ్చుకున్నామో.. ఏ నీళ్ల కోసం శ్రీకాంతచారి లాంటి యువకులు ఆత్మ బలిదానం చేసుకున్నారో ఆ నీళ్లను రాయలసీమకు తరలించుకుపోతుంటే ఏం చేశావని ప్రశ్నించారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్లుగొండ జిల్లాలకు రావాల్సిన నీళ్లను తీసుకెళ్తుంటే ఒక్కరోజైనా నువ్వు అడ్డుకున్నావా అని ధ్వజమెత్తారు. 'అవ్వాల నువ్వు చేసిన పాపం ఇయ్యాల మాకు శాపమైంది. ఇవాళ

(మిగతా 2వ పేజీలో)

## చంద్రబాబు ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను కేంద్రానికి వివరించారు: రామ్మోహన్ నాయుడు

### నేడు ఢిల్లీలో కేంద్ర వ్యవసాయమంత్రి శివరాజ్ సింగ్ తో రామ్మోహన్ సమావేశం

### ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు

### శివరాజ్ సింగ్ కు రైతుల కష్టాలు తెలుసన్న రామ్మోహన్ నాయుడు




కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మిర్చి రైతుల అంశంపై నేడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిశారు. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. శివరాజ్ సింగ్ తో సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారని తెలిపారు. ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో సుదీర్ఘంగా చర్చించామని వెల్లడించారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునేందుకు యత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మిర్చి ఉత్పత్తి ఖర్చును లెక్కిస్తే ఎకరాకు రూ.11,600 వచ్చిందని వెల్లడించారు. రైతులకు రూ.11,600 కంటే ఎక్కువే అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడంలేదని, మిర్చి ఎగుమతులు పెంచడంపైనా నేడు శివరాజ్ సింగ్ తో చర్చించామని తెలిపారు. మిర్చి ఎగుమతిదారులతో ఏపీలో సదస్సు నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. సలహాలు, సూచనల మేరకు మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి సారిస్తున్నట్టు వివరించారు. మిర్చి రైతుల ఆదాయం పెంచేందుకు ఆలోచిస్తున్నామని, ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు

(మిగతా 2వ పేజీలో)



## ఎల్ఆర్ఎస్ పేరుతో 50కోట్ల దోపిడీకి? కాంగ్రెస్ ప్లాన్ : బండి సంజయ్

## కట్నం డిమాండ్ చేయడం క్రూరత్వం కాదు: సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ: భార్య నుంచి భర్త కట్నం డిమాండ్ చేయడాన్ని క్రూరత్వంగా పరిగణించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. భర్త, అత్తమామల నుంచి వివాహిత మహిళలకు రక్షణ కల్పించేందుకు 1983లో ప్రవేశపెట్టిన ఐపీసీ సెక్షన్ 498ఏ ప్రకారం.. కట్నం డిమాండ్ చేయడాన్ని క్రూరమైన నేరంగా భావించలేమని వెల్లడించింది. సెక్షన్ ప్రకారం 498ఏ ప్రకారం క్రూరత్వం అనేపదానికి విస్తృతమైన అర్థం ఉంది. కట్నం కింద ఆస్తులు గానీ, విలువైన వస్తువులు గానీ ఇవ్వాలని డిమాండ్ చేయడం చట్టవిరుద్ధమే. అయితే, కట్నం కోసం మహిళను శారీరకంగా, మానసికంగా వేధించడం క్రూరత్వం అవుతుంది. కేవలం కట్నం డిమాండ్ చేశారని 498ఏ సెక్షన్ కింద కేసు పెట్టకూడదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరాలీతో కూడిన ధర్మాసనం గత ఏడాది డిసెంబర్ 12న ఆదేశాలు జారీ చేసింది.

## మణిపూర్‌లో ఏం జరిగిందో మీకు తెలుసు!

### మైతేయిల కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పు అల్లర్లకు దారితీసింది

### తెలంగాణ ఆరె కటిక సంఘం పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

### జాతీయ స్థాయిలో ఎస్సీ హోదా కల్పించాలన్న ఆరె కటిక సంఘం



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఆరె కటిక (ఖటిక్) కులస్తులను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. మణిపూర్‌లో జరిగిన అల్లర్లను ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ప్రస్తావించింది. కులాల జాబితాలో సవరణలు చేసే అధికారం కేవలం పార్లమెంట్‌కు మాత్రమే ఉంటుంది కాబట్టి.. పార్లమెంట్‌నే ఆశ్రయించాలని సూచించింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆరె కటిక కులస్తులను ఎస్సీల జాబితాలో చేర్చాలని కోరుతూ తెలంగాణ ఆరె కటిక (ఖటిక్) అసోసియేషన్ జనవరి 8న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చింది. కొన్ని రాష్ట్రాల్లో ఆరె కటిక కులస్తులు ఎస్సీ సామాజిక వర్గంలో ఉండగా, మరికొన్ని రాష్ట్రాల్లో వెనుకబడిన తరగతుల (ఓబీసీ) వర్గంలో ఉన్నారని ఆరె కటిక అసోసియేషన్ కోర్టుకు తెలిపింది. దీంతో వేరే రాష్ట్రానికి చెందిన అమ్మాయి లేదా అబ్బాయితో పెళ్లి జరిగినప్పుడు రిజర్వేషన్ల విషయంలో సమస్యలు ఎదురవుతున్నాయని పిటిషన్‌లో పేర్కొంది. శుక్రవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. సీనియర్ న్యాయవాది రహీమ్, రాజు సోంకర్‌లు పిటిషనర్ తరఫున వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతుండగా.. 'అసలు మీ పిటిషన్

(మిగతా 2వ పేజీలో)



## విజనరీ నాయకులు కావాలి

### 'సోల్' సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

### అన్ని రంగాల్లో గ్లోబల్ లీడర్ల అవసరం నేడు ఎంతో ఉంది

### సమర్థ నాయకత్వంతో దేశాభివృద్ధి సాధ్యం

### 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు మానవ వనరుల నిర్మాణం కీలకం

న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను పరిష్కరించేలా నేడు అన్ని రంగాల్లో ప్రపంచస్థాయి నాయకులు రావాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రయోజనాలను, అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనిచేసే అత్యుత్తమ నాయకులు సమాజానికి కావాలని అన్నారు. శుక్రవారం ఢిల్లీలో

(మిగతా 2వ పేజీలో)

# దమ్ముంటేరండి!

**12 ఏళ్ల మోదీ పాలన, పదేళ్ల కేసీఆర్ పాలన.. 12 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చిద్దాం..**

**'ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన'లో బీజేపీ, బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ సవాల్**

**బండి సంజయ్, కిషన్‌రెడ్డి, కేసీఆర్, కేటీఆర్, హరీశ్.. ఎవరొస్తారో చెప్పండి..మీ బంట్లు, బంట్రోతులు ఎవరిని పంపుతారో తేల్చుకోండి**

**కళ్లలో నిప్పులు, కడుపులో కత్తులతో పంచాయితీ పెడుతున్నారు.. పాలమూరు జిల్లా ప్రాజెక్టులను ఎండబెట్టిన పాపం బీఆర్ఎస్‌దే..**

**ప్రగతిభవన్‌లో 'రాయలసీమ ప్రాజెక్టు పథకం పన్ని ద్రోహం చేశారు..తాము విజయవంతంగా కులగణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టామన్న సీఎం**

**నారాయణపేట జిల్లాలో మెడికల్ కళాశాల, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ప్రారంభం**

నాగర్‌కర్నూల్/ నారాయణపేట: దేశంలో 12 ఏళ్ల మోదీ పాలన, రాష్ట్రంలో పదేళ్ల కేసీఆర్ పాలన.. 12 నెలల కాంగ్రెస్ పాలనపై తనతో బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్‌లకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. బీజేపీ నుంచి కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు.. ఎవరు వస్తారో, ఎక్కడికి వస్తారో చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ గల్లంతు అయిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు కూడా దొరకని దుస్థితిలో ఉందని సీఎం విమర్శించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా అప్పక్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం రేవంత్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం మెడికల్ కళాశాల, నర్సింగ్, పారామెడికల్ కళాశాలలకు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా పెట్రోల్ బంక్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన 'ప్రజా పాలన%-% ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం రేవంత్ మాట్లాడారు. సీఎం ప్రసంగం ఆయన మాటల్లోనే... రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనలో ఎన్నో పనులు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఎప్పుడో బ్రిటిష్ కాలమైన 1931లో చేసిన కులగణన తప్ప ఈనాటికీ ఎవరూ లెక్క చెప్పలేదు. బీసీలు చైతన్యం అవుతున్నారు. తమ లెక్క చెప్పాలని అంటున్నారు. దేశంలో మొదటిసారి ప్రతి కులం లెక్క తీసేందుకు కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచాం. 30ఏళ్లుగా పీటముడి పడిన ఎస్సీ వర్గీకరణకు పరిష్కారం చూపాం. ఏడాదిలోనే సాధించిన ఈ విజయాలు కేసీఆర్ కళ్లకు కనబడటం లేదా? ప్రభుత్వం ఏర్పడి 12 నెలలు కాకముందే దిగిపోవాలని చూస్తున్నారు. కళ్లలో నిప్పులు, కడుపులో కత్తులు పెట్టుకొని మన మధ్యనే పంచాయతీ పెట్టాలని చూస్తున్నారు. తాను కొడితే గట్టిగా వేరేలా ఉంటుందని కేసీఆర్ అంటున్నారు. ఆయన కొట్టాల్సి వస్తే ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీలు చేసిన కొడుకును, ఢిల్లీలో లిక్కర్ దందా చేసిన బిడ్డను, కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు మింగిన అల్లుడిని కొడితే వాళ్లకు బుద్ధి వస్తుంది.

**కేసీఆర్ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు..**

పాలమూరు నుంచి కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించినా ఈ ప్రాంతంలో ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తిచేయలేదు. పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తిచేసే అవకాశం ఉన్నా ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చిన పాపం బీఆర్ఎస్‌దే. అప్పుడే పూర్తిచేసి ఉంటే ఇప్పుడు చంద్రబాబుతో పంచాయతీ ఎందుకు వచ్చేది? పోతిరెడ్డిపాడు ద్వారా జగన్ ఏపీకి 40వేల క్యూసెక్కులు తరలించుకుపోతుంటే కేసీఆర్ ఊడిగం చేశారు. ఆనాడు మంత్రిగా ఉన్నది హరీశ్‌రావు కాదా? జగన్‌తో కలసి ప్రగతిభవన్‌లో రాయలసీమ ప్రాజెక్టుకు పథకం పన్నింది ద్రోహం కాదా? రాయలసీమ ప్రాజెక్టు పూర్తయితే రోజుకు 10 టీఎంసీల చొప్పున నెల రోజుల్లోనే శ్రీశైలం ఖాళీ అవుతుంది.

**మహిళలకు ఏడాదికి రెండు చీరలు..**

దేశంలోనే మొట్టమొదటిసారిగా నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ప్రారంభించాం. ఇందిరా మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళల చేతికి పర్యవేక్షణ, మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో 600 బస్సుల కొనుగోలు, పావలా- జీరో వడ్డీ రుణాలతో మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని మహిళా సంఘాల మహిళలకు ఏడాదికి 2 నాణ్యమైన చీరలు అందిస్తాం. పరిశ్రమల ఏర్పాటుతో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇచ్చే బాధ్యత నాది. ఉద్ధండాపూర్



రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యకు పరిష్కారం చూపుతాం" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి, జి.మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కు మళ్లీ అధికారం కల: మంత్రులు**

రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందన్నది కలగానే మిగులుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని అలాంటిది ఏడాది పాలనలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని చెప్పారు. రాష్ట్రంలో కులగణనతోపాటు ఎస్సీ వర్గీకరణకు పరిష్కారం చూపి చరిత్రలో నిలిచామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సామాజిక న్యాయం అందిస్తూ అసమానతలను తొలగిస్తామన్నారు.

**నిన్నేం అంటలేను అక్కా..**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని సింగారం గేటు వద్ద మహిళా సమాఖ్య ఆధ్యర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు ప్రారంబోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, బీజేపీ నాయకురాలు, ఎంపీ డీకే అరుణ మధ్య సరదా సంభాషణ చోటుచేసుకుంది. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను ఒకచోటుకు చేర్చి, మహిళా శక్తిని చాటుతూ నిధులు ఇవ్వాలని ప్రధాని మోదీని కోరతామని సీఎం రేవంత్ పేర్కొనగా.. ఎంపీ డీకే అరుణ కలుగజేసుకుని కేంద్రం ఇప్పటికే నిధులను ఇస్తోందని చెప్పారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. 'కేంద్రం ఇస్తుంది. ఇవ్వాలి. మిమ్మల్ని ఏమీ అనడం లేదు అక్కా. ప్రజలకు సేవ చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండాలి. మీకు ఇక్కడ తల్లి గారిల్లు, అక్కడ అత్త గారిల్లు, పిల్లల కోసం ఎవరేం ఇచ్చినా వద్దు అనలేం. అవసరమైనప్పుడు అందరం ఒక్క తాటిపై నిలబడాలి.." అని పేర్కొన్నారు.

## నాడు వైఎస్సార్, జగన్ నీళ్లు తీసుకెళ్తుంటే ఊడిగం చేశారు

మాకు ఉరైంది. తొందర్లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే రోజుకు 10 టీఎంసీలు అంటే నెల రోజులు కళ్లు మూసుకుంటే 300 టీఎంసీల శ్రీశైలం నీళ్లు మొత్తం తరలించుకుపోతారు' అని చెప్పారు. శుక్రవారం నారాయణపేట జిల్లా అప్పక్‌పల్లిలో మెడికల్ కళాశాల, నర్సింగ్, పారా మెడికల్ కళాశాలలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు.

## చంద్రబాబు ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను కేంద్రానికి వివరించారు: రామ్మోహన్ నాయుడు


కేంద్రం దృష్టికి తెచ్చారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. "కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు రైతుల కష్టం తెలుసు. నిన్న చంద్రబాబు వచ్చిన సమయంలో శివరాజ్ సింగ్ చౌహన్ ఢిల్లీలో లేరు. అయినప్పటికీ ఆయన చంద్రబాబుతో మాట్లాడారు. ఇవాళ ఢిల్లీ వచ్చిన వెంటనే శివరాజ్ సింగ్ అధికారులతో మాట్లాడారు. మార్కెట్ ధర, పెట్టుబడి ఖర్చుల తేడాను భరించాలని నేటి సమావేశంలో ఆయనను కోరాం. ఉత్పత్తి ఖర్చును రూ.11,600కి పైగా ఉండేలా నిర్ణయించాలని ఐకార్‌ను కోరాం" అని రామ్మోహన్ నాయుడు వివరించారు.

## ఎల్ఆర్ఎస్ పేరుతో 50కోట్ల దోపిడీకి? కాంగ్రెస్ ప్లాన్ : బండి సంజయ్

పెద్దపల్లి: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కేంద్ర బడ్జెట్‌పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి బండి సంజయ్ నేడు పెద్దపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తారా?. ఎన్నికల సమయంలో మీరు ఇచ్చిన హామీ ఇదే(ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని కాంగ్రెస్ నేతలు మాట్లాడిన వీడియో). ఇప్పుడు ఎందుకు మాట మార్చుతున్నారు?. కాంగ్రెస్ పార్టీ బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో అంటూ ఎద్దేవా చేశారు.

## మణిపూర్‌లో ఏం జరిగిందో మీకు తెలుసు!

విచారణకు ఎలా సమర్థనీయం?'అని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. 'మణిపూర్‌లో ఏం జరిగిందో మీకు తెలుసు కదా? అక్కడ మైతేయి కులస్తులకు సంబంధించిన కేసులో హైకోర్టు నిర్ణయం తర్వాత ఏం జరిగింది? మణిపూర్‌లో ఎలా అల్లర్లు జరిగాయో చూశారు కదా?'అంటూ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అయితే రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని, హైకోర్టుకు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు. అందుకు సైతం ధర్మాసనం అభ్యంతరం తెలుపుతూ..'కులాల జాబితాను సవరించడం, కొత్త చట్టాలను రూపొందించడం పార్లమెంట్ చేస్తుంది. హైకోర్టుకు వెళ్లినా మీకు పరిష్కారం దొరకదు. కాబట్టి పార్లమెంట్‌ను ఆశ్రయించండి' అని చెప్పింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు సీనియర్ న్యాయవాది రహీమ్ చెప్పగా కేసును ముగిస్తున్నట్టు ధర్మాసనం పేర్కొంది.




## విజనరీ నాయకులు కావాలి

స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్(సోల్) సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో ఉత్సాహవంతులైన సారథుల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో సోల్ లాంటి సంస్థలు గేమ్‌ఛేంజర్ అవుతాయని వ్యాఖ్యానించారు. వేర్వేరు రంగాల్లో అంతర్జాతీయ స్థాయి ఆలోచనా దృక్పథంతో వ్యవహరిస్తూ స్థానికంగా అభివృద్ధికి పాటుపడే నేతలు తయారు కావాలని పిలుపునిచ్చారు. నేడు మన దేశం 'గ్లోబల్ పవర్‌హౌస్'గా ఎదుగుతోందని, ఈ నేపథ్యంలో భారతీయ దార్శనికతను ప్రతిబింబించే నాయకత్వం అవసరం చాలా ఉందని పేర్కొన్నారు. దేశానికి విజనరీ నాయకులు కావాలని వివరించారు. కీలక రంగాల్లో దేశం మరింత వేగంగా ముందుకు పరుగెత్తాలని, సమర్థ నాయకత్వం వల్లే అది సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. సోల్ లాంటి సంస్థల అవసరం నేడు ఎంతో ఉందన్నారు.

**రాజకీయ అధికారానికే పరిమితం కావొద్దు**

'గ్లోబల్ అప్రోచ్, లోకల్ మైండ్‌సెట్'కలిసిన నాయకులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంలో, సంక్షోభాలను పరిష్కరించడంలో, భవిష్యత్తు పట్ల సరైన ఆలోచనలు చేయడంలో సమర్థులైన వ్యక్తులను దేశం కోరుకుంటోందని పేర్కొన్నారు. భవిష్యత్ నాయకత్వం కేవలం రాజకీయ అధికారానికే పరిమితం కావొద్దని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లు, వేదికలపై మన దేశం పోటీ పడాలంటే అంతర్జాతీయ పరిణామాలపై పూర్తి అవగాహన కలిగిన నాయకులు కావాలన్నారు. డీప్%-%టెక్, అంతరిక్షం, బయోటెక్, పునరుత్పాదక ఇంధనం వంటి ఆధునిక రంగాలతోపాటు క్రీడలు, వ్యవసాయం, తయారీ, సామాజిక సేవ వంటి రంగాల్లో నాయకత్వాన్ని సిద్ధం చేసుకోవాలని ఉద్ఘాటించారు.

**ఆ స్ఫూర్తిని మననం చేసుకోవాలి**

అన్ని రంగాల్లో అత్యున్నత ఫలితాలు సాధించాలని కేవలం కోరుకుంటే సరిపోదని, ఆచరణలో సాధించి చూపాలని ప్రధానమంత్రి తేల్చిచెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన సంస్థలను అభివృద్ధి చేసే సమర్థుల అవసరం నేడు దేశానికి ఎంతగానో ఉందని అభిప్రాయపడ్డారు. మన దేశంలో పురుడు పోసుకున్న ఎన్నో సంస్థలు ప్రపంచ స్థాయిలో విజయాలు సాధించాయని గుర్తించారు. ఆ స్ఫూర్తిని మరోసారి మననం చేసుకోవాలన్నారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా మనమంతా ముందుకు సాగుతున్నామని, ఈ తరుణంలో జాతి నిర్మాణం కోసం మానవ వనరుల నిర్మాణం అత్యంత కీలకమని వివరించారు.

## డాక్టర్ రాగదీపికకు హృదయపూర్వక అభినందనలు: సీఎం చంద్రబాబు

ఖగోళ భౌతికశాస్త్రంలో డాక్టర్ రాగదీపిక అద్భుత ఆవిష్కరణ

రాగదీపిక గుంటూరు జిల్లా తెనాలి ముద్దుబిడ్డ అని చంద్రబాబు వెల్లడి

ప్రపంచ వేదికపై సత్తా చాటారని కితాబు

భారత సంతతికి చెందిన ప్రఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ పుచ్చా రాగదీపికను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. అనంత విశ్వంలోని కృష్ణ బిలాల గురించి డాక్టర్ రాగదీపిక సంచలన ఆవిష్కరణలు చేశారని, అందుకు గాను ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని వివరించారు. రాగదీపిక గుంటూరు జిల్లా తెనాలి ముద్దుబిడ్డ అని చంద్రబాబు వెల్లడించారు. ప్రపంచ వేదికపై తమదైన ముద్ర వేసిన తెలుగు మహిళల సరసన ఇప్పుడు ఆమె కూడా చేరారని కొనియాడారు. అపారమైన ద్రవ్యరాశి కేంద్రాలైన కృష్ణ బిలాలు, మరగుజ్జు గెలాక్సీల అతి పెద్ద నమూనాను రాగదీపిక తన పరిశోధన ద్వారా గుర్తించారని చంద్రబాబు వివరించారు. ఇది ఖగోళ భౌతికశాస్త్రంలో ఒక మైలురాయి అనదగ్గ ఘట్టం అని అభివర్ణించారు. డాక్టర్ పుచ్చా రాగదీపిక, ఆమె బృందం మరిన్ని ఆవిష్కరణలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.






## 'అప్పుడు ఏమైందో తెలుసుకదా.. అది గుర్తుపెట్టుకుంటే చాలు'

ముంబై: తనకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో ఎటువంటి విభేదాలు లేవని గతవారం వ్యాఖ్యానించిన డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే . తాజాగా తనను తేలిగ్గా తీసుకోవద్దంటూ సుతిమెత్తగా హెచ్చరించారు. అయితే ఈ హెచ్చరిక నేరుగా ముఖ్యమంత్రి ఫడ్నవీస్ కు కాకపో యినా, షిండే ఇలా వ్యాఖ్యానించడం వెనుక ఆంతర్యం ఏమిటో అనేది రాజకీయ వర్గాల్లో మరోసారి హాట్ టాపిక్ అయ్యింది. ఈరోజు(శుక్రవారం) ఏక్ నాథ్ షిండే మీడియాతో మాట్లా డుతూ.. ' నా గురించి తెలుసు. నేను పార్టీలో సామాన్య కార్తకర్తని. నేను అలాగే భావిస్తాను. అదే సమయంలో బాలా సాహెబ్ కు కూడా కార్యకర్తనే. నన్ను గతంలో తేలిగ్గా తీసుకున్న ప్రభుత్వం ఏమైందో మీకు తెలుసు.' అంలూ హెచ్చరించారు. మహారాష్ట్ర అసెంబ్లీలో షిండే నేతృత్వంలోని శివసేనకు 57 ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఫడ్నవీస్ ప్రభుత్వానికి సూచాయాగా వార్ని ంగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. తనను తేలిగ్గా తీసుకోవద్దంటూనే గత ప్రభుత్వాన్ని కూల్చిన సంద ర్భాన్ని షిండే తాజాగా గుర్తు చేసుకోవడమే రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఇది ఫడ్నవీస్ ను పరోక్షంగా హెచ్చరించినట్లేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తాను తలుచుకుంటే ప్రభుత్వాన్ని కూల్చే అవకాశం లేకపోలేదనే సంకేతాలు పంపినట్లు అయ్యిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఏపీ కేడర్‌కు ముగ్గురు ఐపీఎస్‌లు

**అంజనీకుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతిలను**

**ఏపీలో రిపోర్టు చేయాల్సిందిగా కేంద్ర హోంశాఖ ఆదేశం**



హైదరాబాద్: ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్న ముగ్గురు ఐపీఎస్ అధికారులను వారి హోం కేడర్ అయిన ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది. సీనియర్ ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతిలను వెంటనే తెలంగాణ కేడర్ నుంచి రిలీవ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. అంజనీకుమార్ తెలంగాణ రోడ్ సేఫ్టీ అథారిటీ డీజీగా, అభిలాష బిస్త్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా, ట్రైనింగ్స్ డీజీగా పనిచేస్తున్నారు. అభిషేక్ మహంతి కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇంతకుముందే తెలంగాణలో పనిచేసిన ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులు సోమేశ్‌కుమార్, వాకాటి కరుణ, వాణి ప్రసాద్, రోనాల్డ్ రోస్, ఆమ్రపాలిలను ఏపీ కేడర్‌కు పంపిన విషయం తెలిసిందే

# పోలీస్ శాఖకు "మ్యాగి" సేవలు అభినందనీయం.

## మీ వ్యవసాయ భూములకు యూనిక్ ఐడి నెంబర్ను వెంటనే వేయించుకోండి

### - తరువాత ప్రభుత్వ పథకాలు రావట్లేదని బాధపడిన ఉపయోగ ఉండదు : ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 22, వెల్దుర్తి, మాచర్ల.

ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం 2025 26 ఆర్థిక సంవత్సరం నుండి ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వడ్డీ లేని పంట రుణాలు (సున్నా వడ్డీ రుణాలు), పంటల బీమా (క్రాప్ ఇన్సూరెన్స్), పెట్టుబడి సాయం (ఇన్ పుట్ సబ్సిడీ), రాయితీ పై ఎరువులు, సూక్ష్మ పోషకాలు సూక్ష్మ సేద్యం పరికరాలు లాంటివి అందుకోవాలంటే భూ యాజమాన్య రైతులు ఖచ్చితంగా విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి నెంబర్)ను కలిగి ఉండాల్సిందేనని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. యు యూనిట్ ఐడి నెంబర్ను పొందటానికి రైతులు రిజిస్ట్రీలో నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. దీనికి గాను మీరు చేయాల్సిందల్లా మీ ఆధార్ కార్డు, పొలం పాస్ పుస్తకం జిరాక్స్ లతోపాటు, ఆధార్ నెంబర్ తో పాటు అనుసంధానమైన మీ మొబైల్ ఫోన్ నెంబర్ను మీ దగ్గరలోని వ్యవసాయ సహాయకుల వద్దకు తీసుకు వెళితే పై నమోదు ప్రక్రియను పూర్తి చేసి విశిష్ట గుర్తింపు సంఖ్య వివరాలను తెలియజేస్తారు. ఏప్రిల్ ఏప్రిల్ లో అన్నదాత సుఖీభవ పథకం మొదటి కిస్తీ వేస్తారని అంటున్నారు. కావున రైతుల తప్పకుండా నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్యే చెప్పారు.

## మార్చి 01 న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహణ



రాయచోటి ఫిబ్రవరి,21 (జనసముద్రం)

అన్నమయ్య జిల్లా పరిధిలోని గంగమ్మ ఉత్సవాలు పురస్కరించుకొని యువతకు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మణికంఠ తెలియజేశారు. జిల్లా పరిధిలోని 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాలు వయసు గల యువత పోటీలలో పాల్గొనవచ్చునని వివరించారు. మార్చి 1వ తేదీన వాలిబాల్ టోర్నమెంట్ ను ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్స్, నేతాజీ సర్కిల్ రాయచోటి నందు నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జిల్లా యువత పాల్గొని తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని యువత తమ ప్రతిభను నిరూపించు కోవాల్సిందిగా సూచించారు. వివరాలకు 9182382644 సంప్రదించ వచ్చునన్నారు.



## కృష్ణా - గుంటూరు ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 21, వెల్దుర్తి మండలం.

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రివర్యులు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని "1" నెంబర్ వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వెల్దుర్తి మండలం మాచర్ల నియోజకవర్గంలోని కొత్తపుల్లారెడ్డిగూడెం లో గల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను, ప్రైవేటు అధ్యాపకులను, గ్రాడ్యుయేట్ విద్యావంతులను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి , రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, జూలకంటి చిరంజీవి , కల్లం రామాంజిరెడ్డి , మధు బాబు, జానీ భాష, జనసేన పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య, హనీమిరెడ్డి తదితరులు శుక్రవారం కలిసి కోరడం జరిగింది.





## కండ్లకుంటలో ఎన్డీఏ కూటమి నేతల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 21, వెల్దుర్తి మండలం.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని కండ్లకుంట, కొత్త పుల్లారెడ్డి గూడెం గ్రామాలలో శుక్రవారం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారాన్ని యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, కుర్రి శివారెడ్డిలు నిర్వహించారు. మండల పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మోడల్ స్కూల్ రైతు భరోసా సచివాలయాలలో ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్లను స్వయంగా కలసి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన 8 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. రానున్న రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులను గురించి వారికి తెలిపి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి మద్దతు పలకాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పోలీస్ జాగిలం పదవీ విరమణ సందర్బంగా ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



రాయచోటి ఫిబ్రవరి, 21(జనసముద్రం న్యూస్)పోలీస్ జాగిలం "మ్యాగి" 11 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి, పలు కీలక విధులను సమర్ధవంతంగా నిర్వర్తించడం అభినందనీయమని, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ కార్యాలయంలోని వేదిక దగ్గర "మ్యాగి" పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మర్డర్లు, రేప్ లు, దొంగతనం చేసిన వారిని గుర్తించడంలో నేర్పరిగా పేరున్న జర్మన్ షెఫర్డ్ జాతికి చెందిన జాగిలం "మ్యాగి" ని జిల్లా ఎస్పీవిద్యాసాగర్ నాయుడు ఐపీఎస్, పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సుదీర్ఘ కాలంపాటు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ సందర్భంలో కూడా సంపూర్ణ ఆరోగ్యం తో, చురుగ్గా ఉండేలా కంటికి రెప్పలా చూసుకున్న హ్యాండ్లర్ బి.మణిగండన్ ను, (ఏ.ఆర్, హెచ్ సి. 849) జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, పూలమాలవేసి శాలువా కప్పి సన్మానించారు, ముున్ముందు కూడా జాగ్రత్తగా "మ్యాగి ని" చూసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జాగిలాలతో అనుబంధం భావోద్వేగాలతో కూడుకుని ఉంటుందని ఎస్పీ తెలిపారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రశంసలు పొందడం అభినందనీయమన్నారు. నేడు పదవీవిరమణ పొందిన అన్నమయ్య జిల్లా పోలీసు జాగిలం "మ్యాగి" ఉద్యోగ సేవలు ఇలా ఉన్నాయి.1)ఈ జాగిలం పేరు మ్యాగి. ఇది జర్మన్ షపర్డ్ జాతికి చెందినది. ఈ జాగిలం యొక్క పుట్టిన తేది (23-10-2013) దీని వయస్సు 11 సంవత్సరాలు, ఈ జాగిలం ఉద్యోగ సర్వీస్ 9 సంవత్సరాలు అయినప్పటికీ, 2 సంవత్సరాలు అదనంగా విధులు నిర్వర్తించింది.2)ఈ జాగిలం 2014 వ సంవత్సరంలో మొయినాబాద్, హైదరాబాద్ నందు ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ వారి వద్ద ట్రాకర్ విభాగంలో 8 నెలలు శిక్షణ పొందింది.3)ఈ జాగిలం 6 సంవత్సరాలు, చిత్తూరు జిల్లాలో విధులు నిర్వర్తించింది. 2022 లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో అన్నమయ్య జిల్లాకు బదిలీపై వచ్చి విధులు నిర్వహిస్తూ4)ఈ జాగిలం 2015 వ సంవత్సరంలో చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం దిగువపూనేపల్లి గ్రామం నందు రేప్ మరియు మర్డర్ కేసును చేదించినందుకు గాను, అప్పటి అనంతపురం రేంజ్ డీఐజీ గారి చేతుల మీదుగా, 250/- రూపాయల క్యాస్ రివార్డ్ తీసుకోవటం జరిగింది.5)ఈ జాగిలం రాష్ట్రస్థాయిలో రెండు సార్లు సెలెక్ట్ అయ్యి మన రాష్ట్రం తరపున ట్రాకర్ విభాగం నందు 2016వ సం,, మైసూర్ లో మరియు 2017వ సం,, చెన్నై లో ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ లో పాల్గొంది.6)ఈ జాగిలం చిత్తూరు జిల్లాలోని తవనంపల్లి నందు మర్డర్ కేసును క్షణాల్లో చేదించి ముద్దాయిని పట్టించినందుకు గాను, అప్పటి చిత్తూరు జిల్లా ఎస్పీ గారు "మ్యాగి ని" మెడల్ తో సన్మానించి జిల్లా పోలీసు కార్యాలయం చుట్టూ బ్యాండు మేళాలతో ఊరేగించటం జరిగింది.7)జాగిలం మ్యాగికి 2016వ సం,, లో గణతంత్ర దినోత్సవం డాగ్ షో లో భాగంగా "మ్యాగి" యొక్క పనితనాన్ని మెచ్చుకొని అప్పటి చిత్తూరు జిల్లా కలెక్టర్ గారు, 1 లక్ష రూపాయల చెక్కును అందించటం జరిగింది. ఈ నగదును వృధా చేయకుండా చిత్తూరు జిల్లా డాగ్ కెనాల్ పునరుద్ధరణకు ఉపయోగించారు.8)ఈ జాగిలం అన్నమయ్య జిల్లా నందు ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న ఓరంపాడు గ్రామంనందు జరిగిన మర్డర్ కేసును క్షణాల్లో చేదించి, పోలీసు ఉన్నతాధికారుల ప్రశంసలను పొందింది.9)ఈ జాగిలం అన్నమయ్య జిల్లాకు బదిలీపై వచ్చిన తర్వాత, గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా "డాగ్ షో" చేస్తూ.. పిల్లల కేరింతల మధ్య, చూపరులను ఆకట్టుకుంటూ అధికారుల మన్ననలు పొందింది."మ్యాగి" పదవీ విరమణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్)వెంకటాద్రి, ఏవో, బి.క్రిష్ణుడు, ఆర్ఐ లు, వి.జె.రామక్రిష్ణ, టి.జాన్ జోషఫ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, పి.రాజారమేష్, ఆర్ఎస్ఐ లు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియూ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## పాత కూరగాయల మార్కెట్ లో గల సమస్యలన్నిటికీ త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతాం

### మంత్రి దృష్టికి తీసుకెళ్లి టమాటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించె దిశగా అడుగులు

### రాయచోటి పట్టణంలోని మార్కెట్ ను సందర్శించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి సోదరుడు డా...లక్ష్మీప్రసాద్ రెడ్డి.



రాయచోటి మున్సిపాలిటీ, ఫిబ్రవరి (జనసేన సముద్రం న్యూస్)రాయచోటి పట్టణంలోని కూరగాయల మార్కెట్ ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మణ్ రెడ్డి సందర్శించారు. అక్కడ ఉన్నటువంటి విక్రయ దారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి మార్కెట్లో మౌలిక సదుపాయాలు కావలసిన మేరకు లేకపోవడంతో ఇటు వ్యాపారస్తులు అటు కొనుగోలుదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తద్వారా ప్రజలు మార్కెట్ లోనికి వచ్చి కూరగాయలు కొనే పరిస్థితులు లేవని ఆయన తెలిపారు. మార్కెట్ మార్కెట్ కు సంబంధించి పూర్తిస్థాయిలో ప్రహరీ గోడ, గేట్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నట్లు వ్యాపారస్తులు తెలిపారని వారం రోజులోగా మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలన్నిటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.గతంలో ఒక్కొక్కరికి రెండు లేదా అంతకంటే ఎక్కువ షాపులు ఉన్నాయని తెలిసిందని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఒక్కొక్కరికి ఒక్కొక్క షాపు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి సోదరుడు తెలిపారు. ప్రతి సంవత్సరం టమోటా కు గిట్టుబాటు ధర లేకపోవడంతో టమాటా రైతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్వరలో మంత్రితో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు మన ప్రాంతంలో కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన రైతులకు మరొక అనువైన స్థలంలో నూతన మార్కెట్ ను ఏర్పాటు చేసి వారిని కూడా ఆదుకునే ప్రయత్నం చేస్తామని రవాణా శాఖ మంత్రి సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి తెలిపారు.



## ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి : 82వ బూత్ ఏజెంట్ ఆలేటి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 21, మాచర్ల.

జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు కృష్ణా - గుంటూరు ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని మీ అమూల్యమైన ఓటు ను "1" అంకె మీద ఓటు వేసి ఎమ్మెల్సీ అభ్యర్థి గా గెలిపించవలసినదిగా ఐదో వార్డు చెన్నకేశవ కాలనీ లో గల గ్రాడ్యుయేట్ పట్టభద్రులను 82 వ బూత్ ఏజెంట్ ఆలేటి వాసు శుక్రవారం కోరడం జరిగింది.



### చింతలపూడి లారీ ఓనర్స్ ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే కోరిన ఒక రోజు వ్యవధిలోనే చింతలపూడి లారీలకు ఉపాధి కల్పించిన ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 21

చింతలపూడి శ్రీ ఆంజనేయ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు చింతలపూడి లింగపాలెం ఏరియాలో మొక్కజొన్న ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకొని వారి బయటినుంచి లారీలను తెచ్చుకొని నడుపుకుంటున్నారు.ఇలా చేయడం వలన చింతలపూడి పరిధిలో ఉన్న లారీలకు ఉపాధి కోల్పోతున్నాయని ఎమ్మెల్యే కలిసి చింతలపూడి లారీలకు ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే కోరడంతో తక్షణమే ఎమ్మెల్యే ముత్తారెడ్డి పెదబాబు ఆదేశాలు జారీ చేసి మొక్కజొన్న ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ ని అలాగే లారీ అసోసియేషన్ వారితో సమావేశం ఏర్పాటు చేసి చింతలపూడి లారీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని రవాణా చార్జీలు కూడా గిట్టుబాటు అయ్యేవిధంగా కిరాయిలు ఇవ్వాలని మొక్కజొన్న ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ ని కోరగా, మొక్కజొన్న ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ స్పందించి చింతలపూడి లారీలకు మొదటి ప్రాధాన్యత ఇస్తాము లారీ కిరాయిలు కూడా గిట్టుబాటు ధర ఇస్తావని ఒప్పుకోవడంతో చింతలపూడి లారీ అసోసియేషన్ వారు ఎమ్మెల్యే ఉపాధి కల్పించాలని కోరిన ఒకరోజు వ్యవధిలోనే మా సమస్యను పరిష్కారం చేసినందుకు ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్య ఎక్కడుంటే నేను అక్కడే ఉంటాను కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుంది అన్నారు

## ఎంఎల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి : పోలూరి



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 19, మాచర్ల.

ఈనెల 27వ తేదీన జరిగే ఎంఎల్సీ ఎన్నికల్లో కృష్ణా - గుంటూరు జిల్లాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని మీ అమూల్యమైన ఓటు ను '1' గుర్తు పై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల ను అభ్యర్థించటం జరిగింది.



## చింతలపూడి నియోజకవర్గంలో వైసిపి నియామకాలు.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 21

ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం లో పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం రాత్రి ప్రకటించారు...ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షుడిగా మిరియాల దిలీప్ నియమితులయ్యారు...ఈ సందర్భంగా మిరియాల దిలీప్ మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్ కంభం విజయరాజు కృతజ్ఞతలు తెలియజేసారు...



## వెంకటేశ్వర్లు ను పరామర్శించిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

జన సముద్రం విజయపురిసౌత్, ఫిబ్రవరి 21.ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న టీడీపీ సీనియర్ నాయకుడు ఎరిపల్లి వెంకటేశ్వర్లు ను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. విజయపురిసౌత్ లోని సాగర్ క్యాంపు లో బాధితుడు వెంకటేశ్వర్లు స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైర్యంగా ఉండాలని అండగా ఉంటానని ఎరిపల్లి వెంకటేశ్వర్లు కు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంగులూరి పుల్లయ్య,వీరాస్వామి యాదవ్,బొల్లా చౌదరి,గుండాల శ్రీను,మైలపల్లి అప్పలరాజు,ఆడెపు కోటయ్య, బసివిరెడ్డి,సాంబశివరావు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు



## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం -పశు సంవర్ధక శాఖ పశు భీమా పథకం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 21

గ్రామీణ పశు వైద్య శాల, మధ్యాహ్నపు వారి గూడెం నందు వెంకటాపురం గ్రామానికి చెందిన మానుకొండ నందిని అనే యజమాని కి సంబంధించిన 8 పశువులకు "ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం - పశు సంవర్ధక శాఖ" లో ప్రస్తుతం అమలు అవుతున్న పశు భీమా పథకం లో భాగంగా సుమారు 3,75,000 విలువ కలిగిన 8 పశువులకు ప్రభుత్వ వాటా కింద అనగా సబ్సిడీ కింద 12,288 రూపాయలు కడుతుంది. లబ్ధిదారుడు 12,459 కట్టవలసి ఉంటుంది.గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద మరియు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికి ఈ పథకం ఎంతో సాయపడుతుంది. కావున రాష్ట్రం లో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకం ని ఉపయోగించుకోవాలి. అనుకోని పరిస్థితులలో ఇన్సూరెన్స్ చెయ్యించిన పశువు చనిపోతే 50,000 రైతు యొక్క అకౌంట్ లో నేరుగా క్రెడిట్ అవుతాయి. మన రైతాంగానికి ఈ పథకం ఎంతో మేలు చేస్తుంది.ఈ కార్యక్రమంలో గ్రామీణ పశు వైద్య శాల నందు పని చేస్తున్న యమ్.గణేశ్, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్, యన్.లక్ష్మణ రావు, అనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ - తిరుమల దేవి పేట, రైతు సేవా కేంద్రం హాజరయ్యారు.



## చింతలపూడి, నామవరం గ్రామంలో ఎక్సైంజ్ వారు మెరుపు దాడులు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 21

ఏలూరు, డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు ) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల చింతలపూడి మండలం నామవరం గ్రామం లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా నామవరం గ్రామములో భూక్యా నరేష్ కు సంబంధించిన ప్లాస్టిక్ డ్రమ్ లో నిల్వ ఉంచిన (100) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి , (5) లీటర్లు నాటు సారాయిను స్వాధీన పరచుకొని ,అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు,అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!



## ఈనెల శివరాత్రి కి ఏలేశ్వరస్వామి గట్టుకు ఏపీ టూరిజం లాంచీలు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 21,విజయపురిసౌత్. మహాశివరాత్రి రోజున అనగా ఈ నెల 26 వ తేదీన మాచర్ల మండలం అనుపు నుంచి ఏలేశ్వరస్వామి ఆలయానికి(మల్లయ్య గట్టు) ఏపీ టూరిజం ఆధ్వర్యంలో ప్రత్యేక లాంచీ సర్వీసులను నడపనున్నట్లు లాంచీ యూనిట్ మేనేజర్ వినయతుల్లా తెలిపారు. శుక్రవారం విజయపురిసౌత్ లోని లాంచీ స్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల(ఫిబ్రవరి) 26 న అనుపు నుంచి ఉదయం 7 గంటల నుంచి 3:30 వరకు ఏలేశ్వర స్వామి గట్టుకు లాంచీ సర్వీసులు నడపనున్నట్లు తెలిపారు. పెద్దలకు రూ.200, పిల్లలకు 150 రూపాయలుగా టిక్కెట్ ధర నిర్ణయించామన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలను ఉచితంగా అనుమతించనున్నట్లు పేర్కొన్నారు. శివరాత్రి పర్వదినం రోజున అనుపు లోని ప్రసిద్ధి గాంచిన రంగనాయకుల స్వామి ని దర్శించుకొని ఏలేశ్వరస్వామి గట్టుకు భక్తులు వెళ్లడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులుసు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుని పుత్రుడిని చూడడానికి వచ్చిన ఆయుష్ వైద్యాధికారి నల్లారి తిరుపతి నాయుడు

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21( పామిడి ) పామిడి పట్టణంలోని లక్ష్మి ఆసుపత్రి నిర్వాహకుడు మరియు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి నల్లారి తిరుపతి నాయుడు పామిడి మండలం విశాలాంధ్ర దినపత్రిక పాత్రికేయుడు మండ్ల నరేష్ కు జిల్లా కేంద్రంలోని సర్వజన ఆస్పత్రి నందు కుమారుడు జన్మించిన సందర్భంగా డాక్టర్ నాయుడు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి బార్య సుమలతను ఆరోగ్య సమాచారాన్ని అడిగితే తెలుసుకొన్నారు.కుమారునికి చిరుకానుకలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నరేష్ కుటుంబీకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# మాతృ భాష పరిరక్షణ మనందరి బాధ్యత.

### ఘనంగా అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం.



జన సముద్రం న్యూస్ మాచర్ల, ఫిబ్రవరి 21.భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని ఐక్య రాజ్య సమితి విద్యా, విజ్ఞాన శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) చెబుతోందని, మాతృ భాష పరిరక్షణ మనందరి బాధ్యతని, తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత తొలుత మన ఇంటినుంచే మొదలు కావాలన్నారువాసవి క్లబ్‌జోన్ ఛైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు అన్నారు. శుక్రవారం అంర్జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగావాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణానికి చెందిన కీర్తి పురస్కార గ్రహీత కవి, రచయిత చంద్రమౌళి రామనాథశర్మ, చరిత్ర పరిశోధకులు, రచయిత పాలువూరి సతీష్‌బాబులను సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓరుగంటి మాట్లాడుతూ ఆంగ్లభాషపై మోజు కారణంగా తెలుగు భాషప్రమాదంలోపడుతుందన్నారు. ప్రాథమిక స్థాయి నుండే బోధనా మాధ్యమంగా ఆంగ్లంను పాఠశాలలలో బోధించటం ద్వారా పిల్లలు తెలుగుభాషకుదూరమవుతున్నారన్నారని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రాథమిక విద్య తెలుగులోనే ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ భారతదేశం లో మొదటి భాష ప్రయుక్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అటువంటి రాష్ట్రంలో ఈ రోజున తెలుగు మనుగడ ప్రమాదంలోపడుతుందన్నారు. బతుకుతెరువు కోసం ఎన్ని భాషలు నేర్చుకున్నా ప్రతి ఒక్కరు మాతృభాష పట్ల మమకారంకలిగిఉండాలన్నారు. తమిళ, కన్నడ రాష్ట్రాల్లో వారి మాతృ భాష లేకుండా వేరే భాషలో ఎక్కడ్కైన బోర్డులు కనిపిస్తే అక్కడి ప్రజలు ప్రశ్నిస్తారని, కాని మన తెలుగు ప్రజల్లో అంతటి చ్కైతన్యం లేదన్నారు. ప్రసార మాధ్యమాలు భాషని ఎక్కువగా ప్రభావితం చేస్తాయి కనుక అక్కడ మార్పు తీసుకురావడం ముఖ్యమని, పత్రికలు, టీవి, సినిమాలో తెలుగు పదాలే వాడాలన్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో కూడా తెలుగుకి తగినంత ప్రాధాన్యత లేదని ఈ స్థితిని చక్కదిద్దడానికి వ్యక్తులు, సంస్థలు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బచ్చు రాజ్ కుమార్, చుండూరు సత్యనారాయన తదితరులు పాల్గొన్నారు.

## కూటమి హయాంలోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు. జూలకంటి బ్రహ్మానందరెడ్డి.



జన సముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 21.ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల మండల పరిధిలోని విజయపురి సౌత్ రెంటచింతల మండల కేంద్రంలో శాసనమండలి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న పట్టభద్రులను ఎమ్మెల్యే జూలకంటి స్వయంగా కలసి ఎన్డీఏ కూటమి అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పాటుపడుతూ పారిశ్రామికవేత్తల ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించేందుకు కృషి చేస్తూ ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులను వైన్ షాపులు ముందు విధులు నిర్వర్తించేలా చేసి ఉపాధ్యాయ ఉద్యోగ విధులను చులకన చేశారని అన్నారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయ అధికారులను భాగస్వాములు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు కలసికట్టుగా పనిచేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు ఎన్డీఏ కూటమి అభ్యర్థికి మద్దతు తెలపాలని ఎమ్మెల్యే జూలకంటి కోరారు.

## కృష్ణాజిల్లా ప్రగతిని సాధించేందుకు కూటమి ప్రభుత్వం కృషి:మంత్రి కొల్లు రవీంద్ర



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.21.కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికాంక్షిస్తూ...గుడివాడలో విస్తృత ప్రచారం చేపట్టిన మంత్రి కొల్లు రవీంద్ర.. కూటమినేతలు కృష్ణాజిల్లా ప్రగతిని సాధించేందుకు కూటమి ప్రభుత్వం కృషి:మంత్రి కొల్లు రవీంద్రఆలపాటి రాజా లాంటి వ్యక్తులు చట్టసభల్లో ఉంటే... ప్రజలకు మంచి జరుగుతుంది:ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్లఅభివృద్ధి చేసే వారికి అండగా నిలవండి:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజలందరికీ మంచి చేస్తూ, రాష్ట్ర ప్రగతికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు మద్దతు తెలపాలని... ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ.. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలతో కలిసి మంత్రి రవీంద్ర గుడివాడలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు విద్యాసంస్థలకు కూటమి నేతలతో కలిసి వెళ్లిన మంత్రి రవీంద్ర.. ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో ఉపాధ్యాయులు మరియు పట్టభద్రులు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఆలపాటి రాజా విజయాన్ని కాంక్షిస్తూ కూటమి నేతలు ముమ్మర ప్రచారం చేస్తున్నారన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, మేధావి సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో చట్టసభలను ఏ విధంగా అహస్యం చేశారో మనమందరం చూసామని.. ఆలపాటి రాజా లాంటి వ్యక్తులు చట్టసభలకు వెళ్తే ప్రజలకు మరింత మంచి జరుగుతుందని రవీంద్ర పేర్కొన్నారు.గత ప్రభుత్వ అరాచకాలు, దుర్మార్గాలు, అవినీతి, అన్యాయాలతో ఎంతో పేరుగాంచిన కృష్ణాజిల్లా ప్రతిష్ట దిగజారిందని రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా ఖ్యాతిని పెంచడమే కాక, జిల్లా ప్రగతి సాధించేందుకు తామంతా కృషి చేస్తున్నామని మంత్రి రవీంద్ర అన్నారు. ఇప్పటికే 200 కోట్ల ఎన్ఆర్జిఎస్ నిధులతో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మితమవుతున్నాయని, 100 కోట్లతో గుంతలు పూడుస్తూ రోడ్ల రిపేర్లు చేస్తున్నామని మంత్రి రవీంద్ర తెలియజేశారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు ఎంతో సేవ చేసిన ఆలపాటి రాజా లాంటి మంచి వ్యక్తి , శాసనమండలిలోకి వెళితే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే , ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని కొనకల్ల నారాయణరావు విజ్ఞప్తి చేశారు.గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి ఆలపాటి రాజాను ప్రత్యక్షంగా చూస్తున్నానని.. ఆదర్శవంతమైన రాజకీయాలు చేసే మంచి వ్యక్తి ఆలపాటి రాజాకు పట్టభద్రులు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీగా గుడివాడ అభివృద్ధికి ఆలపాటి రాజా సహకరిస్తారన్నారు ఉపాధ్యాయులు మరియు పట్టభద్రులు ఈనెల 27వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్ లో తమ ప్రథమ ప్రాధాన్యత ఓటు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజా విజయం ఖాయమైనప్పటికీ... గుడివాడ నుండి అత్యధిక మెజార్టీ అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుకుంట్ల కోటేశ్వరరావు, కృష్ణాజిల్లా జనసేన పార్టీ కన్వీనర్ బండి రామకృష్ణ , గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, గుడివాడ బిజెపి ఇంచార్జ్ దావులూరు సురేంద్రబాబు , గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, జనసేన పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పలువురు కూటమి నాయకులు, ఉపాధ్యాయులు మరియు పట్టభద్రులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ద్వారా టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం.

**- రైతన్నలారా .... అధైర్యపడవద్దు... ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా ఉన్నారు.**

**- టమోటా రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 21:-

టమోటా పంట రైతులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.ప్రస్తుతం టమోటా కు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారని అలాంటి రైతాంగాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతుల నుంచి కిలో 8 రూపాయలతో సేకరించి రాష్ట్రంలోని రైతు బజార్లకు సరఫరా చేసే విధంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు.ఈ విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని,రైతులు ఎవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.టమోటా రైతులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కి రైతుల తరపున పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## సున్నా పేదరికమే లక్ష్యంగా గ్రామాలలో/ వార్డు సచివాలయ సిబ్బందిచే పి 4 సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 21:

సున్నా పేదరికమే లక్ష్యంగా గ్రామాలలో/ వార్డు సచివాలయ సిబ్బందిచే పి 4 సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సచివాల సిబ్బందిని హెచ్చరించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో 19వ వార్డు నందు, వై జంక్షన్ సమీపంలో ప్రశాంతి గ్రామంలో పి 4 సర్వే ప్రక్రియ కార్యక్రమం పరిశీలించారు.9 వ క్లస్టర్ లో ఉన్న లీలావతి, రూప,ఓబులేసు,ఇల్లు నందు పి 4 సర్వే పరిశీలించారు. తులసి సర్వేర్ ద్వారా సెల్ ఫోన్ నందు నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు,అద్దె ఇంట్లో ఉన్నారా,పెన్షన్ పొందుతున్నారా,మీ ఇంటి యందు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగస్తులు ఉన్నారా, నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉన్నారా,ఆధార్ కార్డు ఉన్నదా,ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పొందుతున్నారా లేదా, మీ పేరు పైన విద్యుత్ సౌకర్యం,మీ ఇంటికి ఉన్నదా లేదా పరిశీలించారు.పై ముగ్గురు గృహ యజమానులు సంతృప్తికరంగా సమాధానం చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద,ఆర్ ఐ,సిపిఓ విజయ్ కుమార్,గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరికపూడిశెల ప్రాజెక్టు కోసం ఉద్యమిస్తాం : మేకపోతుల శ్రీనివాసరెడ్డి.



జన సముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 21.

వెనుకబడిన పల్నాడు ప్రాంత వాసులకు కలగా మిగిలిన వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి ఈనెల 27న ప్రారంభం కానున్న బడ్జెట్ లో నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శు క్రవారం పల్నాడు శ్రీను అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంతో లక్షలాది ఎకరాల భూమి సాగులోకి వస్తుందన్నారు. ఎన్నికల ముందు పాలకులు ఇచ్చిన హామీలను ఎన్నికలయ్యాక విస్మరించటం పరిపాటిగా మారిందన్నారు. వెల్దుర్తి మండలం నుండి ఎంతోమంది ఎమ్మెల్యేలుగా చలామణి అవుతూ, వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నామంటూ ప్రగల్బాలు పలికే నాయకులు, అధికారం చేపట్టాక మాటకు కట్టుబడక పోవడంలో అర్థం లేదన్నారు. కనీసం ఈ బడ్జెట్ లో నైనా నిధులు కేటాయించేలా కూటమి నాయకులు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే చూస్తూ ఊరుకునేది లేదని, బడ్జెట్ లో నిధులు కేటాయించని పక్షంలో నియోజకవర్గ ఎమ్మెల్యేలు నైతికంగా పదవుల నుండి వైదొలగాలని, ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల నుండి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభానికి వెనుకాడేది లేదని, అవసరమైతే మండల హెడ్ క్వార్టర్లలో ధర్నా, రాస్తారోకో, రిలే నిరాహార దీక్షలకైనా సిద్ధమని, త్వరలో మాచర్ల చెన్నకేశవ స్వామి ఆలయం నుండి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వరకూ వేలాది మంది రైతాంగంతో పాదయాత్ర చేసేందుకు అఖిలపక్ష సమావేశంలో తీర్మానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సిపిఐ మాచర్ల, దుర్గి సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కాలా శివయ్య, రైతు సంఘం నాయకులు తోట ఆంజనేయులు, బి.ఎస్.పి నాయకులు గుండాల సైదులు, గురజాల అప్పారావు, ఎం సిపిఐ నాయకులు అబ్రహం లింకన్, పిడిఎఫ్ నాయకులు షేక్ మస్తాన్ వలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జి పుల్లారెడ్డి, వరికపూడిశెల సాధన సమితి సభ్యులుకుర్రి పున్నారెడ్డి, బండారు సుబ్బారావు, జై భారత్ జాతీయ పార్టీ సభ్యులు నవులూరి శివారెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు నర్ర రంగస్వామి, ఏఐటీయూసీ నాయకులు ఎస్.ఎం.డి భాషా, గాజుల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాశ్విత త్రాగు నీరు దాతగా అవకాశం కలదు

### శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం




ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి, 21 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె నుండి 2.5 కి .మీ దూరములో అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు శుద్ధి చేయబడిన మినరల్ వాటర్ అందించుటకు దాతకు అవకాశం కలదు ప్రతిరోజు మూడు పూటలా శాశ్వత నిత్య అన్నదానం కొరకు ఆశ్రమం భోజన సమయంలో మంచినీరు ఆగుటకు జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారిపల్లె ఖాదర్బాషా జనరల్ ఫ్యాన్సీ స్టోర్ వారి అనుబంధం అబ్దుల్ అజీజ్ వాటర్ ప్లాంట్ నుండి ప్రతి రోజు శు ద్ధి చేయబడిన మినరల్ వాటర్ ను అందిస్తున్నారు ఒక రోజుకు 100 నుండి150 వరకు అనగా ఫంక్షన్ ఉన్న రోజులలో 150 రూపాయలు ఫంక్షన్ లేని రోజులలో 100 రూపాయలు చొప్పున ఖర్చు అగుచున్నవి నీరు ఆ మొత్తాన్ని మినరల్ వాటర్ ప్లాంట్ వారికి స్వయంగా అందజేస్తూ ప్రతిరోజు 100 రూపాయల మినరల్ వాటర్ ను ఆశ్రమం అన్నదానం కొరకు అందించు గొప్ప అవకాశం కలదు ఎవరైనా వారి పూర్వీకుల పెద్దల జ్ఞాపకార్థం కావచ్చు లేదా పిల్లల యొక్క విద్య అభివృద్ధి ఉన్నత విద్య అత్యున్నత పిల్లలకు వరించాలని లేదా గొప్ప కుటుంబం వారు వారి దానగుణం చాటుకొనుటకు ప్రతిరోజు తాగునీరు అందించు గొప్ప అవకాశం కలదని అవకాశాన్ని మానవత్వం మనందరికీ మానవసేవే మాధవసేవ సహాయం చేయడం మానవ ధర్మం అను నినాదాలు పైన ఏ ప్రాంతం వారైనా ఏ వర్గం వారైనా ఏ మతం వారైనా ఏ రాజకీయ పార్టీల వారైనా అన్నదానం భోజన సమయంలో త్రాగునీరు నందించు దాతలుగా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 903 006 8619, 7382868619, 850 1005384, 9703105755, 7386101853, 9440 883 354,7893603901,



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ వారి అన్నదానం




పుల్లంపేట ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 21 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం పుల్లంపేట టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న మరియు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ పుల్లంపేట పట్టణంలోని పెద్దఓరంపాడు క్రాస్ రోడ్ పోలీస్ స్టేషన్ పక్కన మరియు హైవే బైపాస్ రోడ్డులో కొనసాగుతున్న వ్యాపారాలు ప్రముఖ యువ వ్యాపారవేత్త ప్రోపరేటర్ రాజా కుటుంబం 21. 02.25 న ఓబులవారిపల్లె మండలం ముక్కా వారి పల్లి క్రాస్ రోడ్డు నుండి 2.5 కిలోమీటర్ దూరంలో అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నకు ఒక రోజుకు సరిపడా మూడు పూటలా



అన్నదానం నకు బియ్యం , మరియు నిత్యవసర సరుకులు అందించి గొప్ప మానవత్వం చాటుకున్న పుల్లంపేట పట్టణం పెద్దఓరంపాడు రోడ్డులో పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర పర్టీలైజర్స్ ప్రోపరేటర్ రాజా కుటుంబం నిత్యవసర సరుకులు అందించి మూడు పూటల అన్నదానం జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్నారు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర పర్టీలైజర్స్ దిన దినా అభివృద్ధి చెందాలని ప్రోపరేటర్ రాజా కుటుంబం ఆయుర్ ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో భోగ భాగ్యాలతో జీవితకాలమంతయు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ముక్కోటి దేవతల ఆశీస్సులు నిండుగా జీవితకాల మంతా ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరు పేరునా ప్రత్యేకమైన దీవెనలు అందించి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా అన్నదానం జరిపించవలసిన దాతలు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెనని ప్రత్యేకంగా తెలిపారు. 973105755 ,9030068619 ,7382868619, 7386101853, 7893603901, 8501005384.

# జగన్ ఐ ప్యాక్ డ్రామాలు ప్రజలు నమ్మరు: మంత్రి కొల్లు రవీంద్ర





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.21.ప్రజలకు సేవ చేయడానికి ఉద్యోగాలు అవసరం లేదు.... గుడివాడ టిడిపి కార్యాలయంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి మంత్రి రవీంద్ర ప్రెస్ మీట్.మంత్రి కొల్లు రవీంద్ర కామెంట్స్అధికారంలో ఉండగా చేసిన తప్పులను ప్రశ్నిస్తామనే భయంతో.... జగన్ అసెంబ్లీకి రావడం లేదు.పోలీసులను బెదిరించే నీచ రాజకీయాలకు జగన్ తెర లేపాడు.దళిత సోదరుని కిడ్నాప్ చేస్తే కేసులు పెట్టరా? ప్రజలు గుడ్డలూడదీసి రోడ్డుమీద నిల్చోపెట్టిన... జగన్ ప్రవర్తనలో మార్పు రావడం లేదు... జగన్ ఏం మాట్లాడుతున్నాడో ఎవరికి అర్థం కావడం లేదు.మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడారు....ఎన్నికల కోడ్ ఉందని అధికారులు చెప్పిన... రాజకీయ స్వార్థానికే జగన్ మిర్చి యార్డ్ కి వెళ్ళాడు.పెయిడ్ ఆర్టిస్టులను రైతులుగా నిలబెట్టి.... ఐ ప్యాక్ చేస్తున్న డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారు.మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలకు... మంత్రి రవీంద్ర కౌంటర్బూతులు మాట్లాడడానికైతే ఉద్యోగం అవసరం...ప్రజాసేవ చేయడానికి ఉద్యోగం కావాలా?ప్రతిపక్షంలో ఉన్న.... అధికారంలో ఉన్న... ప్రజలకు జవాబుదారీగానే తాము పని చేశాం.అవినీతి, అరాచకాలు, విధ్వంసంతో నాశనమైన కృష్ణాజిల్లా... ఖ్యాతిని తిరిగి తీసుకొచ్చేందుకు మేమంతా కష్టపడుతున్నాం.మీడియా సమావేశంలో , ఏపీ గ్రంధాలను చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా కన్వీనర్ బండి రామకృష్ణ, గుడివాడజనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, గుడివాడ బిజెపి ఇంచార్జ్ దావులూరు సురేంద్రబాబు , గుడివాడ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షులు వాసే మురళి,దానేటి సన్యాసిరావు, జనసేన పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుడివాడ ట్రాఫిక్ పోలీస్ వారు నిర్వహించిన రోడ్డు మార్జిన్...ఫ్రూట్ షాప్స్ క్రమబద్ధీకరణ



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.21. వాహనదారులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుడాదు గుడివాడ పట్టణాన్ని సుందరవందనంగా ఉండేటట్లు మీరు సహకరించాలి కృష్ణాజిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ ఆర్ గంగాధర రావు ఐపీఎస్ వారి ఆదేశానుసారం ,గుడివాడ డిఎస్పి శ్రీ ధీరజ్ వినీల్ వారి ఆధ్వర్యంలో, వన్ టౌన్ , టూ టౌన్ ఎస్ హెచ్ ఓ ల పర్యవేక్షణలో గుడివాడ ట్రాఫిక్ పోలీస్ వారు నిర్వహించిన రోడ్డు మార్జిన్ ఫ్రూట్ షాప్స్ క్రమబద్ధీకరణ గురించి, రైతు బజార్ మార్కెట్ సెంటర్ మరియు పరిసర ప్రాంతాలలో రోడ్డు ప్రక్కన గల మార్జిన్ నందు పళ్ళ వ్యాపారం మరియు ఇతరత్రా చిరు వ్యాపారాలు చేసుకునే యజమానులకు ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి , మీ చిరు వ్యాపారు ల బళ్లను ఒక క్రమ పద్ధతిలో రోడ్ మార్జిన్ కు అవతల వైపుగా పెట్టుకొని వరుస క్రమమును పాటించి, కొనుగోలుదారులకు మరియు వారి వాహనములకు ఇబ్బంది లేకుండా మీ పండ్ల బండ్లను ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఎలాంటి అసౌకర్యము కలిగించకూడదని, గుడివాడ పట్టణాన్ని సుందరవందనంగా ఉండేటట్లు మీరు సహకరించాలని , ట్రాఫిక్ పోలీస్ వారి సూచనలు సలహాలు పాటిస్తూ ఒక క్రమ పద్ధతి ప్రకారం వ్యాపారం చేసుకోవాల్సిందిగా ట్రాఫిక్ పోలీస్ వారు చిరు వ్యాపారస్తులకు తెలియపరచడం అయినది.విశాఖపట్నం అనకాపల్లి భీమవరం, జంక్షన్ వయా గుడివాడ మీదుగా మచిలీపట్నం పామర్రు చల్లపల్లి అవనిగడ్డ మీదుగా రేపల్లె చీరాల బాపట్ల నెల్లూరు తిరుపతి మీదుగా మన సరిహద్దు రాష్ట్రాలైన తమిళనాడు బెంగళూరుకు వెళ్లే ప్రతి వాహనం కూడా ఈ మధ్యకాలంలో వయా గుడివాడ మీదుగానే ప్రయాణం చేయుచున్నవి మరియు గుడివాడలో వేగంగా నిర్మితమవుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి మచిలీపట్నం పోర్ట్, పామర్రు హైవే రోడ్ నిర్మితమవుతున్న పనుల కారణంగా ,ప్రతి ముడి సరుకులతో వచ్చు ప్రతి వాహనము కూడా వయా గుడివాడ మీద గా వెళుతున్నందున ఈ మధ్యకాలంలో వాహనములు పెరిగినందున, ట్రాఫిక్ క్రమబద్ధీకరించుటకు ట్రాఫిక్ పోలీసు వారు ఒక ఛాలెంజ్ గా తీసుకొని ట్రాఫిక్ ని రెగ్యులేట్ చేసుకుంటూ, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటూ ,రైల్వే ట్రాక్లు దగ్గర ట్రాఫిక్ నియంత్రణ చేసుకుంటూ వన్వే సిస్టం ఏర్పరచుకొని ,వాహనదారులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్నాము. కొంతమందికి ఈ ట్రాఫిక్ పై అవగాహన లేని భావనతో కొంతమంది ప్రవర్తిస్తుండటం వలన వారికి ఈ ట్రాఫిక్ విధానాన్ని తెలియపరుస్తూ వారిని కూడా ఈ ట్రాఫిక్ విధానంలో భాగస్వా మ్యులు చేస్తూ వారికి విధి విధానాలు తెలియపరుస్తూ ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించి గుడివాడను ఒక అందమైన పట్టణంగా తీర్చిదిద్దటంలో మీ సహాయ సహకారాలను కోరుచున్నామని అన్నారు..

## ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో ఒంటిపూట బడులు ప్రారంభించాలి

**పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి**

**పరీక్షల సమయంలో హాల్ టికెట్ ఉన్న ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి**

**శ్రీ సత్యసాయి జిల్లా ఏవో నాగరాజ,రామకృష్ణకి వినతి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర**



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 21:-

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎండలు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఒంటి పుట్ట బడులు ప్రారంభించాలని పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని,పరీక్షల సమయంలో హాల్ టికెట్ ఉన్న ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈవో ని కలిసి సమస్యలను తెలియజేసి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సత్యసాయి జిల్లాలో ఫిబ్రవరి మాసం నుంచే ఎండ తీవ్రత విపరీతంగా ఉన్నది,ఎండలు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఒంటిపూట బడులు నిర్వహించాలని డిఈఓ గారిని కోరారు.రేపు నెల మార్చి 17వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను ఇప్పటికే గుర్తించారు.ఆ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి,గత విద్యా సంవత్సరం పరీక్షల సమయంలో కొన్ని ప్రాంతాలలో విద్యార్థులు బెంచీలు లేక కింద కూర్చొని పరీక్ష రాసిన సంఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షా కేంద్రాలలో ప్రతి రూముల్లోనూ వెలుతురుకు అనుగుణంగా లైట్లు కిటికీలు బాగా ఉండేటట్టు చూసు కోవాలన్నారు.ప్రతి రూమ్ లోనూ వాటర్ ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి మండల నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్నాయి వారితో మాట్లాడి ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ ఒక నర్స్ లేదా డాక్టర్ను అప్పటికప్పుడు శాస్త్ర చికిత్స చేయడానికి అవసరమైనటు వంటి విధంగా పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కోరారు.పరీక్షల సమయంలో హాల్ టికెట్ ఉన్న ప్రతి విద్యార్థికి గ్రామీణ పట్టణ ప్రాంతాలకు పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఏవో నాగరాజ, రామకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే ప్రభుత్వానికి ఒంటిపూట బడులు జిల్లాలో ఎండ తీవ్రతను ఎక్కువగా ఉన్నాయని నివేదిక పంపుతామన్నారు.అదేవిధంగా గతంలో జరిగినటువంటి సంఘటనలు ఈ విద్యా సంవత్సరం పరీక్షలలో పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరికి బెంచీలు పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు.అదేవిధంగా ఈరోజే ఆర్టీసీ వారితో మాట్లాడి పరీక్షల సమయంలో హాల్ టికెట్ ను ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లి కార్జున,మహేష్ నాయక్,బన్నీ,కిరణ్, బాను,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులు బాధ్యతగా పనిచేయాలి

**జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**





పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 21:సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులు బాధ్యతగా పనిచేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవోలు,సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం అక్రమ రవాణా అరికట్టి ప్రతి సివిల్ సప్లైస్ డిప్యూటీ ఎమ్మార్వోలు కేసులు నమోదు చేయవలసిందిగా ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న చౌకదాన్య బియ్యం తూకాల్లో మోసం జరగకుండా నిరంతర మీ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ప్రతి నెల మీ పరిధిలో ఉన్న 20 చౌక ధాన్యపు దుకాణాలను పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ కేవైసీ చేయించుకుని కార్డు లేని సభ్యులు 28.2.25 తేదీ నాటికి సదర చౌక్య ధాన్యపు దుకాణా నందు ఈ కేవైసీ చేయించుకునే ఎడల వారి పేరును రేషన్ కార్డు నుంచి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలగించడం జరుగుతుంది. ఆర్డీవోలు కూడా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ చౌకు ధర దుకాణాలను తనిఖీ చేయాలి. ఎం డి యు వాహనాలను మరియు గ్యాస్ ఏజెన్సులను తనిఖీ చేస్తూ ప్రజల వద్ద నుండి అభిప్రాయ సేకరణలు తీసుకుంటూ ఎక్కడినుండి లోపాలు తలెత్తునుచో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.నేటి నుండి నుండి ప్రతి మండలం ఎమ్మార్వోలు,చౌక ధాన్యపు డీలర్లు,ఎండియు వాహనదారులు సమీక్ష సమావేశాలు నిర్వహించి కోవాలని అక్రమాలకు పాల్పడకుండా సూచనలు ఇవ్వాల్సిందిగా పేర్కొన్నారు. మన జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థలో రాష్ట్రస్థాయిలో దిగువ స్థాయిలో ఉన్నది మన ముందు వరుసలో తీసుకుని పోయే విధంగా మీరందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి వంశి కృష్ణారెడ్డి, మేనేజర్ అశ్వర్ధ నాయక్, ఆర్డీవోలు పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ,కదిరి ఆర్డీవో శర్మ, ధర్మవరం ఆర్డీవో మహేష్, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్,32 మండలాల సివిల్ సప్లై డిప్యూటీ ఎమ్మార్వోలు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని చర్యలు చేపడతాం





జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , ఫిబ్రవరి 21,ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారికె కిరణ్ కుమార్ వెల్లడిమండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కొయ్యలగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే కిరణ్ కుమార్ తెలిపారు మండలంలోని బోడిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంకాల గూడెం గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తిందని ప్రజలు తెలపగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ మరియు ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ మురళి లతో కలిసి అంకాల గూడెం గ్రామానికి వెళ్లిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే కిరణ్ కుమార్ స్థానికంగా ఉన్న ప్రజలు తెలిపిన సమస్యలను విని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు అదేవిధంగా గ్రామంలోని నూతనంగా కొత్త బోరు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు త్వరలోనే నూతన బోరు నిర్మాణాన్ని చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మురళిని ఆయన కోరారు నీ టి సరఫరా నిలిచిపోయిన ప్రాంతాలలో మంచినీటి ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసినట్లు ఎంపీడీవో కిరణ్ కుమార్ తెలియజేశారు అన్ని గ్రామాలలోని నీటి ఎద్దడి రాకుండా వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని వసతులు సమకూర్చుతున్నట్లు ఎంపీడీవో తెలియజేశారు ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన కోరారు గ్రామాలలోని వీధులను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయని ఆయన తెలియజేశారు వెంటనే సమస్యను పరిష్కరించిన ఎంపీడీవో కిరణ్ కుమార్ ను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం తో పాటుగా గ్రామ కార్యదర్శి ప్రసాద్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఫిబ్రవరి 21(జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండలంలో గోడుకొండ్ల కుర్మేడు కురంపల్లి వింజమూరు ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కొరకు ఎన్నికల ప్రచారం చేయడం జరిగినది. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు మార్గదర్శకం వహించే దిశగా భారతదేశాన్ని తీసుకపోతున్నటువంటి మన ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో అన్ని ఎన్నికలు కూడా భారతీయ జనతా పార్టీ ప్రజల ఆశీస్సులతో విజయపతంలో నడుస్తుంది. రాబోయే రోజుల్లో దక్షిణ భారత రాష్ట్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని తెలంగాణలో జరుగుతున్నటువంటి మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తున్నారని అన్నారు.ప్రధాన పార్టీలకు సంబంధించినటువంటి అభ్యర్థులను పెట్టకుండా ముందే ఓటమిని అంగీకరించారు , అలాగే విజ్ఞులైన ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తు దృష్ట్యా భారతీయ జనతా పార్టీ బలపరిచిన పులి సర్వోత్తమ్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు , దావ శ్రీనివాస్ మాజీ



ఎంపీటీసీ ఎరిగిశెట్టి అనిత సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్, కుక్కడపు, రామకృష్ణ, రాజేష్ సాగర్ బాల్ జంగయ్య గౌడ్, కట్ట సైదులు, గొడుగు శ్రీనివాస్ యాదవ్, బజారు మహేష్ గోవింద్ రాజు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరిస్నానఘట్టాల వద్ద పూజారులుదోపిడీ చేస్తున్నారన్న అసత్యప్రచారాన్ని తీవ్రంగాఖండిస్తున్నాము

### భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారి ప్రకటన.



జనసముద్రం ఫిబ్రవరి 21 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలంతమ కుటుంబాలలో తల్లి లేక తండ్రిగారు మరణించినట్లయితే వారికి ఆత్మ శాంతి కలగడానికి మరణించిన వారి చితాభస్మాన్ని పుణ్య నదులలో నిమజ్జనం చేయడం హైందవ సాంప్రదాయంగా కొనసాగుతూ వస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా పితృ ముక్తి క్షేత్రంగాపే రోదిన భద్రాచలం దివ్య క్షేత్రంలో గోదావరిదక్షిణవాహినిగా ప్రవహిస్తు న్నది. ఈ కారణంగా ఉభయ తెలుగు రాష్ట్రాలు, చత్తీస్గడ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పితృకార్యాలు నిర్వహించుకోవడానికి భద్రాద్రి గోదావరి నదికి వస్తుంటారు. ఈ విధంగా వచ్చిన భక్తులు గోదావరి నదివద్ద తమ పితృదేవతలచితాభస్మ నిమజ్జనం, పిండ ప్రధానం,11 మాసికాలు మొదలగునవి చేసుకుంటారు. ఈ సమయంలో తమ తల్లిదండ్రుల పట్ల గల ప్రేమాభిమానాలతో వారి ఆత్మ శాంతి కొరకు వారి శక్తి కొలది దానధర్మాలు చేసుకుంటారు. కొద్దిమంది అధికంగా మరికొంతమంది స్వల్పంగా పురోహితులకు ఆర్థికంగా సంభావనలు ఇస్తారు. ఆర్థిక%శీ%గా శక్తి లేని భక్తులకు స్వల్పదక్షిణలతో పూజలుచేసిన సందర్భాలు కూడా లేకపోలేదని భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ శర్మ తెలియజేశారు. ఇది ఇలా ఉండగా



సాంప్రదాయ వ్యతిరేకులైన కొందరు సామాజిక కార్యకర్తల పేరుతో పురోహితసామాజిక వర్గంపై అపనిందలు వేసి భక్తుల వద్ద దోపిడీ చేస్తున్నారని పురోహితుల పై దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పురోహిత సంఘం వారు పేర్కొన్నారు. ఆర్థికఇబ్బందులతో తగు సొమ్ములు ఖర్చు పెట్టే స్తోమత లేని వారు సంఘ పెద్దలతో సంప్రదించి తమ కార్యం పూర్తి చేసుకోవచ్చని సంఘ అధ్యక్షులు తెలియజేశారు.

## ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని మరోమారు ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం

టీ పీ టీ యఫ్,టీ యస్ యు టీ యఫ్, ఎర్రుపాలెం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఫిబ్రవరి 21,వరంగల్– ఖమ్మం– నల్గొండ ఉపాధ్యాయశాసనమండలి నియోజకవర్గ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని టి పి టి ఎఫ్.. టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్తయ్య, జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు ఉపాధ్యాయులను కోరారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి గారిని మరో మారు గెలిపించాలని కోరుతూ ఈరోజు ఎర్రుపాలెం మండలంలో క్యాంపై నిర్వహించి ఉపాధ్యాయులను కలసి ఓటు అభ్యర్థించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలో అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు గురుకుల పాఠశాలలో, కేజీబీవీ లో జూనియర్ కాలేజీలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషిని వివరిస్తూ తనకు ఎమ్మెల్సీ ద్వారా సంక్రమించే నిధులను మొత్తం విద్యాలయాల బిల్డింగులకు, ప్రహరీ గోడలకు వెచ్చించడం జరిగిందని... ఉపాధ్యాయుల ప్రమోషన్స్ ట్రాన్స్ఫర్స్ విషయంలో కీలక భూమిక పోషించారని... మరలా ఎమ్మెల్సీ ఎమ్మెల్సీగా గెలిపించడం ద్వారా ఉపాధ్యాయ వర్గానికి ప్రభుత్వ విద్యారంగ రక్షణకు అండగా ఉంటారని కోరుతూ... మొదటి



ప్రాధాన్యతా ఓటుని నాలుగో నెంబర్ గడిలో( 1) వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ అధ్యక్షులు భూషణ్ రాజు, TSUTF మండల ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, నాయకులు నీలం అజయ్ కుమార్, సూర్యనారాయణ, ఎం నాగేశ్వరరావు, ఎం రవికుమార్, సత్యనారాయణ, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ లేనిదే ఈ స్వాష్టి లేదు.అందుకే అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి

### హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 21 మహబూబాబాద్ జిల్లాలో లేబర్ కాలనిలో గురువారం నైటు జక్కం తరుణ్ వర్ష దంపతుల కూతురు పస్ట్ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ హుండీలో పూల మొక్కలు పెట్టి బహుకరించిన హరిత మిత్ర అవార్డు గ్రహీత.దైద వెంకన్నఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న లు మాట్లాడుతూ....... మొక్కలు నాటాలని లక్ష్యంతో ఎక్కడికైనా వెళ్లి వారికి మొక్కలతో శుభాకాంక్షలు తెలుపుతనాని అలాగే రాబోయే భావితరాల కోసం మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపు మేరకు అమ్మ హరిత దీక్షా తీసుకొని అమ్మ పేరుతో మొక్కలు నాటుతున్నానని అన్నారు.అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జక్కం. దాసు. మంజుల దంపతులు దదితరులు పాల్గొన్నారు.







## మట్టిలో మాణిక్యం వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్

### -పెరుమాళ్ళ జీవనందరెడ్డి

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21 ( పామిడి రూరల్ )

మహిళల అభ్యున్నతి కోసం వ్యాలీ గ్రీన్ ఎం ఎస్ ఎం యు ఒప్పంద సదస్సులో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ ఎంపిక అనంతపురం జిల్లా పామిడి మండలం వ్యాలీ గ్రీన్ గార్మెంట్ సంస్థ విదేశా లలో గుర్తింపు సంబరాలు జరుపుకున్న వ్యాలీ గ్రీన్ గార్మెంట్ మహిళలు 21-02-2025 మహిళాభివృద్ధి కోసం అనంతపురం జిల్లా పామిడి మండలం గజరాంపల్లి గ్రామంలో పెరుమాళ్ళ జీవానంద రెడ్డి గారు ప్రతిష్టత్మకంగా ఏర్పాటు చేసినటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ మేకింగ్ సంస్థ విశాఖ నగరంలో ప్రపంచ బ్యాంకు సహకారంతో ఏర్పాటు చేసినటువంటి మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎక్స్పోర్ట్ ఆర్గనైజేషన్ ఎఫ్ ఐ ఈ ఓ ఒప్పందాలలో మొదటి రెండు స్థానాలలో ఒకటిగా నిలవడం జరిగింది. ఎంతోమంది నిరుపేద మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసినటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ సంస్థ ఇటువంటి ఒప్పందాలలో ఎంపిక కావడంతో ఈ సమస్త మరో మైలురాయి ముందంజలో ఉంది.



## కాలనీలలో పర్యటించి కులగణన సర్వే చేసి వివరాలను సేకరించిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు


మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.21)

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ:–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన కులగణనలో భాగంగా పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో కులగణన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మీ పాల్గొన్నారు.అనంతరం కాలనీలలో పర్యటించి గతంలో సర్వేలో పాల్గొనని వారి ఇండ్లకు వెళ్ళి సర్వే చేసి వివరాలను వ్రాసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్ధం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే సామాజిక తనిఖీ ప్రజావేదిక.

జన సముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 21, పుల్లలచెరువు .

నేడు అనగా 22వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు గత సంవత్సరం అనగా. 1..4.2023 నుండీ 31..3..2024 ఆర్థిక సంవత్సరం వరకు పంతొమ్మిది పంచాయతీలలో జరిగిగిన ఉపాధి హామీ పనులపై స్థానిక ఎంపిడివో కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ ప్రజావేదిక జరుగుతుందని ఎంపిడివో వసంతరావు నాయక్ తెలిపారు.సామాజిక తనిఖీ బృందం జనవరి 17 నుండి 23 వతేదీ,ఫిబ్రవరి 10 నుండి 21 వతేదీవరకు గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం గ్రామసభలు నిర్వహించింది అని,తనిఖీ లో గుర్తించిన అంశాలపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ ప్రజా వేదికకు అందరు ప్రజా ప్రతినిధులు,అధికారులుతప్పక హాజరుకావాలని ఆయన కోరారు.



## అనంతపురం గంగమ్మ దేవస్థానం నందు ఉండి లెక్కింపు

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గంగమ్మ దేవత హుండీ ఆదాయం రూ.4 లక్షల 29 వేల 681 వచ్చినట్లు ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు తెలియజేశారు. శుక్రవారం స్థానిక గంగమ్మ దేవత ఆలయంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శివయ్య ఆధ్వర్యంలో అమ్మవారి హుండీని లెక్కించినట్లు తెలిపారు. హుండీ ద్వారా వచ్చిన నగదును ఆలయ ఖాతాకు జమ చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు చెల్లు గంగరాజు, దినేష్ కుమార్, పోలీసు, బ్యాంకు సిబ్బంది ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# నేడు డిండిలో మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమం

జనసముద్రం ఫిబ్రవరి 21:డిండి :
ప్రజా సమస్యల పరిష్కారం కొరకై ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా నేడు అనగా శనివారం నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఉదయం 11:00 గంటలకు మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సై మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ని డిండి మండల ప్రజలు నేరుగా కలిసి తమ యొక్క సమస్యలపై ఫిర్యాదులను సమర్పించే సువర్ణ అవకాశాన్ని కల్పించారని,బాధితుల యొక్క ఫిర్యాదులను వెంటనే పోలీస్ స్టేషన్లోనే పరిశీలించి,సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.కావున మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల గురించి స్వయంగా కలిసి దరఖాస్తులు సమర్పించేందుకు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కోరారు.

# చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు చింతలపూడి పట్టణం టీడీపీ ఎస్.కె అబ్దుల్లా గపూర్ ఆధ్వర్యంలో





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
చింతలపూడి ఫిబ్రవరి 21
ఎమ్మెల్సీ ఓటర్స్ ను కలిసి ఓటు వేసే విధానం చెప్పి మొదటి ప్రాధాన్యత ఓటుని పేరాబత్తుల రాజశేఖరం వేసి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా ఎన్నుకోమని విజ్ఞానులైన మీరు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరటం జరిగింది కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# మహా కుంభమేళా, ఆర్టీసీ తిరుపతి బస్సులలో12 రోజులు విజయవంతం కండక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో



తిరుపతి,జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 21:
ఆంధ్రప్రదేశ్ తిరుపతి సూపర్ లగ్జరీ బస్సులను మహా కుంభమేళా యాత్ర
వెంకటేశ్వర స్వామి రక్ష ఉండగా మీకు భయమేల, వచ్చునా మీ జీవితంలో ఇలాంటి అవకాశం మరలా, మీ మీద కురిసింది మహా కుంభమేళా యాత్రలో భాగంగా తిరుపతి– బాలాజీ, అన్నవరం, పూరి, కోణార్క్, వారణాసి, అయోధ్య, ప్రయాగ్ రాజ్ , చిల్లకూరు, బాలాజీ–తిరుపతి,అని 12 రోజుల పాటు మహాదేవుని ప్రేమ వానలా, ఆర్టీసీ,ప్రయాణం కుంభమేళ ప్రయాగ్ రాజ్ విజయవంతంగా కొనసాగింది అందరికీ ఎప్పుడూ సేవా కార్యక్రమాలకు అందుబాటులో ఉంటుంది శ్రీరామరక్షలా, ఆర్టీసీ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ కన్న తల్లిలా, అందుకే ప్రయాణికులారామీసేవకునిత్యంఅందుబాటులో ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ ఉద్యోగులు ఆర్టీసీ కండక్టర్ మీ ప్రమీల.

# ఆటో డ్రైవర్లకు తగు సూచనలు చేసిన ఎస్సై టి. త్యాగరాజు



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
దొనకొండ మండలంలో దొనకొండ ఎస్సై టీ త్యాగరాజు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఎస్సై త్యాగరాజు మాట్లాడుతూ

1. ఆటో నడిపే ప్రతి ఒక్కరూ కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి
2. అన్ని పత్రాలు సరిగ్గా ఉండాలి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి
3. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు
4. ఆటో డ్రైవర్ ఖచ్చితంగా యూనిఫామ్ ధరించాలి
5. మద్యం తాగి వాహనం నడపరాదు

ఎస్సై టి త్యాగరాజు మాట్లాడుతూ పోలీసు వారి సూచనలనుఅతిక్రమించినఎడలసదరుఅతిక్రమణదారుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.
ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొనడం జరిగింది

# గౌతమీ కాలేజీలో ఘనంగా ఫేర్వెల్ డే




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి : 21
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గౌతమి కాలేజీలో ఘనంగా ఫేర్వెల్ డే నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ తక్కెళ్ళపల్లి సంధ్యారాణి, ప్రిన్సిపల్ డాక్టర్ ఉమ్మగానీ అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ కష్టపడి చదివితే ఏదైనా సాధించ వచ్చునని, ప్రతీ విద్యార్థికి ఏదో ఒక టాలెంట్ వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయనీ వారు తెలిపారు...
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతీ విద్యార్థి లో ఏదో ఒకటి టాలెంట్ ఉంటుందని, ఆ టాలెంట్ నీ ఇలాంటి సమయంలో బయటికి రావడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని కోరారు... ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ఆటా పాటలలో పాల్గొని సందడి చేశారు... విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి... ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీరామ్, అనిత, సరిత, రఘు, రవికుమార్, సంపత్, విద్యార్థుల పేరెంట్స్ పాల్గొన్నారు...

# ఏఎస్ఐగా ప్రమోషన్ పొందిన ముస్తఫానగర్ నివాసి.షేక్ మౌలానా



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి : 21
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బయ్యారం గ్రామానికి చెందిన ముస్తఫా నగర్ నివాసి షేక్ మౌలానా
పేదరికంలో పుట్టి, కష్టపడి చదివి 5.3.1989 లో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించాడు. క్రమంగా ఎక్కడ ఉద్యోగం చేసిన తన వృత్తి పట్ల నిబద్ధత కనబరుస్తూ మంచి పేరు, ప్రఖ్యాతలు సంపాదించుకుంటూ 2014 లో హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొంది ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నాడు.ఇప్పుడు 19.2.2025 న ఏ ఎస్ ఐ గా ప్రమోషన్ పొందాడు.. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఎస్పీ సునీల్ దత్తును మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా బయ్యారం ముస్తఫా నగర్ వాసులు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలియజేశారు

# ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట:
నియోజకవర్గకేంద్రం గుర్రాలచెరువు రోడ్డులో గల జీవనశ్రీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో గుండె లివర్ సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఆసుపత్రి యాజమాన్యం చే ఉచితంగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ
అనంతరం అదే ఆసుపత్రిలో అశ్వారావుపేట మాజీ ఉపసర్పంచ్ రేమళ్ల కేధర్నాథ్ నాన్న అనారోగ్యంతో ట్రీట్మెంట్ పొందుతుండగా పరామర్శించి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సంబంధిత డాక్టర్లకు సూచించారు..
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్. మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాంబాబు. చిన్నంశెట్టి సత్యనారాయణ. జూపల్లి ప్రమోద్. దండ బత్తులనరేష్. గుడ్డిపునేని ఉపేంద్ర. పసుపులేటి రామస్వామినాయుడు.నంద్రురమేష్. బండారి శ్రీను.కర్నాటి శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.21)జనసముద్రం న్యూస్ :
బీబీనగర్ మండలం గూడూరు జయ గార్డెన్స్ లో గూడూరు గ్రామానికి చెందిన భాషబోయిన అంజనేయులు ముదిరాజ్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.వారితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్ గౌడ్ మరియు గడ్డం బాల్ రెడ్డి,గూడూరు నిఖిల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్ గౌడ్,నాయకులు బెండ ప్రవీణ్,పంజాలశ్రీనివాస్‌గౌడ్,బద్దంనర్సిరెడ్డి,బింగి శ్రీనివాస్,సురేష్,జేరిపోతుల బాలయ్య,బాల నరసింహ,దొనకొండ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలకు నంబర్ స్టిక్కర్లు అందజేసిన సీఐ రమేష్



జనసముద్రం ఫిబ్రవరి 21 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సొంత ఖర్చులతో పట్టణంలోని సుమారు 1500 ఆటోలకు గుర్తింపు కొరకు నంబర్ స్టిక్కర్లు అందజేసిన సీఐ రమేష్ , ట్రాఫిక్ ఎస్ ఐ మధు ప్రసాద్ . ఆటో ఏరియా వైజ్ గా నంబర్స్ స్టిక్కర్స్ అంటించిన పోలిస్ అధికారులు.
ఆటో లకు ప్రత్యేక నెంబర్ గల స్థిక్కర్లు ఉండటం వల్ల ప్రయాణికులు గానీ, పోలీస్ లు గాని తొంధరగా ఆటోలను గుర్తించుట కొరకు నంబర్లు అందజేసిన పోలీసులు.

# నష్టపరిహారం అందజేత



జనసముద్రం న్యూస్
భీమారం ఫిబ్రవరి 21:
దాంపూర్ అటవీ ప్రాంతంలో పులి దాడిలో గాయపడి మృతి చెందిన గేద దూడకు అటవీశాఖ తరపున నష్టపరిహారం (15000) వేల రూపాయలు బాధితుడు (మేకల రాజేందర్) కు అందజేసిన మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి రత్నాకర్ రావు, మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి రత్నాకర్ రావు మాట్లాడుతూ భీమారం మండలంలో పులి సంచరిస్తుందని కావున అటవీ ప్రాంతానికి పశువులను మేతకు తీసుకెళ్లేవారు అటవీ దగ్గరగా ఉన్న వ్యవసాయ పొలాలలో ఒంటరిగా ఉండకూడదు అన్నారు, ప్రజలకు ఏమైనా పనులు ఉంటే ఉదయం 6 గంటలలోపు వెళ్లకూడదని సాయంత్రం ఐదు తర్వాత అటవీ ప్రాంతంలో వెళ్ళవద్దన్నారు ఎవరికైనా పులి కనిపించినచో వెంటనే ఫారెస్ట్ అధికారులకు తెలియజేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు

# సమాజ సేవకై ప్రతి ఒక్కరూ కృషిలి చేయాలి మేకల రాజా ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 21,, మధిర పట్టణంలో గల,బస్టాండ్ వెళ్లే దారిలో సమీకృత మార్కెట్ రోడ్డులో చిన్న చిన్న గుంటల వలన చాలామంది కింద పడ్డారు.. ఇంకా యువత స్పీడు డ్రైవింగ్ వలన కింద పడే ప్రమాదం ఉంది.. కాబట్టి దయచేసి ఇలాంటి చిన్న చిన్న గుంటలని ప్రతి ఒక్కరూ బాధ్యతగ వహించి వాటిని పూడ్చాలని, వాటి వలన ఎవరూ ప్రమాదాలకి గురి కావద్దని అధికారులు తక్షణమే స్పందించి వాటికి తదుపరి చర్యలు తీసుకోవాలని మేకల రాజా, కోరడం జరిగింది...
ఈ కార్యక్రమంలో మేకల రాజ ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు గద్దల ప్రేమ్ కుమార్ ఎమ్మార్పీఎస్ యూత్

# బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ చేసిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21
హైదరాబాద్ లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్‌మహారాజ్‌జయంతి సందర్భంగా ప్రత్యేక పోస్టర్ను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రవీందర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులతో భేటీ అయిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21
మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో విశ్రాంత ఉద్యోగుల భవనం నందు విశ్రాంత ఉద్యోగులలో భేటీ అవ్వడం జరిగింది.
పెండింగ్ లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ బిల్లులు విడుదల చేయిస్తామని విశ్రాంత ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది. ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీ లో నరేందర్ గొంతుకగా వినిపించాలని దినికి మీరు గెలిపిస్తారని.
కోరుకుంటున్నా త్రీ వన్ సెవెన్ జీరో సంబంధించి ప్రధానంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యలు తెలియజేస్తూ 317 జీవో వల్ల ఇబ్బంది పడుతున్న ఉద్యోగులకు పరిష్కారం దిశగా ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి పరిష్కార దిశగా పని చేస్తాం అని హామీ ఇస్తున్నాను.
అంతేకాకుండా కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు నెల మొదటి తేదీన జీతాలు వారి ఖాతాల్లో జమ చేయడానికి గుర్తు చేశారు.
మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నాను..
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నిజామాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వినయ్ కుమార్,విశ్రాంత ఉపాధ్యాయులు ,నియోజక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేసిన పంజాల రామాంజనేయులు గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఫిబ్రవరి.21)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ (అన్నవరం) గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రీ శ్రీ శ్రీ పద్మావతి అలిమేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మరియు శివాలయము పునర్నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసి జనరల్ సెక్రెటరీ పంజాల రామాంజనేయులు గౌడ్ దాతగా రూ.50,116/–రూపాయలు విరాళంగా అందజేశారు.అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకి వారిని అహ్వానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బీబీనగర్ మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్,మాజీ ఉప సర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్ ఉత్సవ కమిటీ సభ్యులు,పంజాల రామారావు గౌడ్,అల్వాల కాటమయ్యగౌడ్,ఎలిమినేటిశంకర్‌రెడ్డి,మంచాల రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# కీర్తన గోల్డెన్ లోన్ ఫైనాన్స్ సంస్థ ప్రారంభోత్సవం

## –ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.21) జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో యూనియన్ బ్యాంక్ పైన ఫస్ట్ ఫ్లోర్లో కీర్తన గోల్డెన్ లోన్ ఫైనాన్స్ సంస్థ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్.
ఈ సందర్భంగా సంస్థ సభ్యులకు సిహెచ్. కోటేశ్వరరావు,నీలం శ్రీను,రాజేష్ కుమార్ కు సంస్థ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్,గౌరీ తాహెర్,మాజీ మున్సిపల్ ఆప్షన్స్ సభ్యులు సయ్యద్ ముల్తానీ షా ముత్తు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కూర శివకుమార్,మైనార్టీ నాయకుడు మొహమ్మద్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి.21
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం
రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు.
శుక్రవారం దంతాలపల్లి మండలంలో సాగు లో ఉన్న మామిడి, ఆయిల్ పామ్ తోటలను సందర్శించి మేలైన యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు. ప్రస్తుతం రాబోయే వేసవి కాలంలో మామిడి తోటల లో, ఆయిల్ పామ్ తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు , వేసవి కూరగాయలు సాగు మరియు మామిడి తోటల్లో సస్య రక్షణ చర్యలు తెలియజేశారు.
ఈ సందర్భనలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు.మరియన్న తో పాటు బిందు సేద్య అధికారులు కిషోర్, ప్రసాద్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

# మండలాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్







మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి.21
మహాబూబబాద్ జిల్లా కలెక్టర్ జిల్లాలోని కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలోని కెజిబివి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ హాస్టళ్ళ లోని నిత్యావసర సరకులను, స్టోర్ రూం ను పరిశీలించారు. విద్యార్దులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారాన్ని అందజేయాలని అధికారులకు తెలిపారు. నిత్యావసర సరకుల సామాగ్రిని పంపిణీ చేసే ఏజెన్సీ వారు నాణ్యమైన వస్తువులను మాత్రమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్దులకు ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అన్నారు. విద్యార్దులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా వచ్చే బోర్డు పరీక్షల దృష్ట్యా, విద్యార్థులందరూ 10 జిపిఏ సాధించేందుకు ఉపాధ్యాయులు సమగ్ర వ్యూహాన్ని అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. తరచుగా ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలని, ఒక్కొక్క విద్యార్థి పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశీలించి, చుట్టూ పరిసరాల పరిశుభ్రత మెరుగుదల కోసం పలు సూచనలు చేశారు.

ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్యసేవల ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రాథమిక పరీక్ష, ల్యాబ్ ను పరిశీలించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు.ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ తనిఖీలో స్థానిక మండలాల తహసిల్దార్ లు, మెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా షిర్డీ సాయి బాబా దేవాలయ 23వ వార్షికోత్సవం





యాదాద్రి భువనగిరి జిల్లా
(ఫిబ్రవరి.21) జనసముద్రం న్యూస్
భువనగిరి మండలం బండసోమరం గ్రామంలోని శిరిడి సాయి దేవాలయ 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు పతావిష్కరణ,7 గంటలకు గణపతి హెూమం,8 గంటలకు ధుని పూజా,8 గంటల 30 నిమిషాలకు బాబాకు ప్రత్యేక అభిషేకాలు,మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి,12 గంటల 30 నిమిషాలకు సాయి తీర్థప్రసాద వితరణ మరియు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

అర్చక స్వాములచే నవగ్రహాల పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాయి బాబా గుడి అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ పెద్దలకు,ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో రావి నరసింహారెడ్డి - సుమతి,
రావి వెంకటరెడ్డి - సుమలత,అధ్యక్షులు రావి శ్రీహిత - రాజేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు కాటిక జంగయ్యఅనుజారాణి,జుబితాశ్రీనివాసరెడ్డిగ్రామంలోని పెద్దలు,గ్రామస్తులు,సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.నేటి బాబా 23వ వార్షికోత్సవం సందర్భంగా రావి శ్రీనివాస్ రెడ్డి - దీపిక దంపతులు కుటుంబసభ్యులు సుమారు 600 మందికి పైగా మహా అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలియజేశారు.

# వృద్ధులకు ఉచితంగా మందుల పంపిణీ

## వృద్ధుల ఆరోగ్యం ఆనందమే ముఖ్యం సంస్థ సోషల్ ప్రొడక్షన్ ఆఫీసర్ శివకృష్ణ






జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 21:
జైపూర్ మండలంలోని దుబ్బ పల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఇన్ఫ్రా సాఫ్ట్వేర్ సొల్యూషన్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్ ఎల్ పేజ్ ఇండియా అనే సేవా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్న వయోవృద్ధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సోషల్ ప్రొడక్షన్ ఆఫీసర్ శివ కృష్ణ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా భారత దేశంలోని వివిధ రాష్ట్రాలలోనూ గత ఎనిమిది సంవత్సరాల కాలం నుండి తెలంగాణలోని కొన్ని జిల్లాలలో వృద్ధులకు ముఖ్యంగా షుగర్ పేషంట్లకి బీపీ పేషంట్లకి వివిధ రకాల నొప్పులతో బాధపడుతున్న వయోవృద్ధుల కోసం ఉచితంగా హెల్త్ క్యాంపులను ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్వహిస్తూ ఉచితంగా మందుల పంపిణీ చేస్తున్నామని అన్నారు.

గతంలో వికలాంగులకు నడవడానికి ఇబ్బంది పడుతున్న వారికి వాకర్స్. వీల్ చైర్స్ పంపిణీ చేశామని తెలియజేశారు.

వృద్ధులకు ఉచితంగా మందుల పంపిణీ చేయడంలో వారి జీవితాల్లో ఆనందం ఆరోగ్యం వారి కళ్ళలో కనబడుతుందని తెలియజేశారు వచ్చే రోజుల్లో సంస్థ సేవా కార్యక్రమాలు పెద్ద మొత్తంలో విస్తృత పరుస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష. ఫార్మసిస్ట్ రాజ్కుమార్. రమేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21
మహబూబాబాద్ జిల్లా లో రవీంద్రశర్మ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి. మరొక సమావేశంలో గుర్తు తెలియని వాహనాల ప్రమాదాల్లో మరణించిన బాధితుల నష్టపరిహారం గురించి చర్చించిన జిల్లా న్యాయమూర్తి గత జాతీయ లోక్ అదాలత్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కోర్టుల సూపరింటెండెంట్ లు, పోలీస్ కానిస్టేబుల్స్ కు ప్రశంశాపత్రాలు అందించిన జిల్లా న్యాయమూర్తి.

08-03-2025 శనివారం రోజున దేశవ్యాప్తంగా పెద్దఎత్తున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మరియు ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులతో జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మప్రసంగిస్తూకక్షిదారులకుపిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టుల్లో వేల సంఖ్యలో కేసులు పెండింగ్ లో ఉన్నాయని అన్ని కేసులను సాధారణ పద్దతిలో పరిష్కరించడం సాధ్యంకాదని, అందుకనేజాతీయలోక్అదాలత్నువినియోగించుకుని రాజీపడ గలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లోతెలియజేసిరాజీకుదుర్చుకునికుటుంబసభ్యుల తో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థకు సెక్రటరీ అయిన సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, మహబూబాబాద్ సబ్ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, తొర్రూరు సబ్ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కృష్ణ కిషోర్, మహబూబాబాద్ సబ్ డివిజన్ డి. ఏ. ఓ. రజిని, తొర్రూరు సబ్ డివిజన్ డి. ఏ. ఓ. బాలకిషన్, జిల్లాలోని అన్ని సర్కిళ్ల ఇన్స్పెక్టర్లు కోర్టు కానిస్టేబుల్స్ హాజరయ్యి సమావేశాన్ని విజయవంతం చేశారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# గాదె రుక్మారెడ్డి పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21
మహబూబాబాద్.గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్ లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు రీనాగోపీకృష్ణ, రజితామాదవ్, రజితాకృష్ణమూర్తి నిర్వహించిన ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ నుండి విడిపోయిన బంగ్లాదేశ్ లో అక్కడి మాతృభాష అయిన బెంగాలీలోనే పరిపాలనసాగాలని ఉద్యమం సాగిందన్నారు.

మాతృభాషను రక్షించుకునే క్రమంలో వేలాదిమంది మరణించారని పేర్కొన్నారు. ఆ సంఘటన ఫలితంగానే 1999, ఫిబ్రవరి 21వ. తేదీని యునెస్కో అంతర్జాతీయ భాషాదినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఫలితంగా ప్రపంచంలోని ప్రతి దేశం, ప్రతి ప్రాంతం ఆయా సంస్కృతులు సంప్రదాయాలను పరిరక్షించుకుకోవడంతో తమమాతృభాషగొప్పదనాన్ని గుర్తుచేసుకుంటాయన్నారు. ప్రతి వ్యక్తి అమ్మవడిలో నేర్చుకునే అమ్మ భాషను మర్చి పోవద్దన్నారు. ఇతరభాషలు మనకు బ్రతుకినిస్తే అమ్మభాష అయిన తెలుగు మనకు జన్మనిచ్చిందనే విషయం మారువొద్దన్నారు. మాతృ భాష అంటేనే బ్రాండ్ అని ఏదేశం వెళ్లినా మనకొక చిరునామా అని అన్నారు. ఏదేమైనామనభాషతోపాటుసంస్కృతి,ఆచారవ్యవహారాలే మన స్థాయిని, మన క్యారెక్టర్ ని నిర్దేశిస్తాయన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో సన్మాన గ్రహీతలు సరోజినీ దేవి, సరస్వతి, శిరీష, మమత తో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి విషయంలో ముస్లింలను టార్గెట్ చేయడం బండి సంజయ్ కు తగదు



మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21
మహబూబాబాద్ లోని ఈద్గా బజార్లో జరిగిన ముస్లిం జేఏసీ సమావేశంలో ముస్లిం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ–ఈమధ్య "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం" జరిపిన "కులగణన సర్వే"లో పదిన్నర శాతం ముస్లిం బీసీలు ఉన్నట్టు రిపోర్టులు వచ్చాయి.

అప్పటినుండి "ముస్లింలను టార్గెట్" చేస్తూ వస్తున్న బండి సంజయ్"బీసీల నుండి ముస్లింలను తొలగించాలంటూ", లేని పక్షంలో పార్లమెంటులో "బీసీ బిల్లు పాస్ కాదంటూ"అబద్ధాలాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు .ముస్లిం- బీసీల మధ్య చిచ్చు పెట్టె ప్రయత్నం చేస్తున్నాడు. 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదని నిబంధనలు" ఉన్నప్పుడు కేవలం బీసీలకు 42% రిజర్వేషన్లకు కేంద్రం ఏ విధంగా అనుమతిస్తుంది ?ఇవ్వదు.అలా ఇవ్వని పక్షంలో ఆ నేపం ముస్లింలపై నెట్టి తాను రాజకీయ లాభం పొందాలని ప్రతి రోజు ముస్లింలపై తప్పుడు ప్రచారం చేస్తున బండి సంజయ్ ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోవాలి.

ముస్లింల జీవితాలు ఎస్సీ, ఎస్టీల కంటే అధమస్థాయి"లో ఉన్నాయని గతంలో సచార్ కమిటీ లాంటి చాలా కమిటీలు నివేదికలు ఇచ్చి ఉన్నాయి. ఇప్పటికీ ముస్లిం జీవితాలలో ఎలాంటి మార్పులు లేవు. అయినప్పటికీ, ప్రతిరోజుబీసీలహక్కులనుముస్లింలులాక్కుంటున్నారంటూ బండి సంజయ్ స్టేట్మెంట్ ఇవ్వడం మానుకోవాలి.

ఈ కార్యక్రమంలో అహ్మద్ ఖాన్ తో పాటు సలీం పాషా,అజీజ్, ఫిరోజ్ ఖాన్, బాబూలాల్, సఫర్, మహ్మద్ అంతర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక



జనసముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 21:
భీమారం మండలం గ్రామపంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఎన్నుకున్నట్టు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రావణ్, భీమారం ఎంపీడీవో మధుసూదన్, భీమారం ఎంపీ ఓ సతీష్ రెడ్డి తెలిపారు, భీమారం మండలగ్రామపంచాయతీకార్యదర్శులఅధ్యక్షునిగా(క్రాంతి తేజ ) నర్సింగాపూర్, జనరల్ సెక్రెటరీ శ్రావణ్ కుమార్ (ధర్మారం,) అసోసియేట్ ప్రెసిడెంట్ దేవేందర్ (ఆరేపల్లి) ట్రెజరర్ రవికుమార్ (ఎల్కేశ్వరం) టి కృష్ణమూర్తి (భీమారం) వైస్ ప్రెసిడెంట్, సృజన (పోలంపల్లి) వైస్ ప్రెసిడెంట్, బి రాజశేఖర్ (కాజిపల్లి), వేముల శ్రీనివాస్ (దాంపూర్) వైస్ ప్రెసిడెంట్ , గణేష్ కుమార్ (మద్దికల్) ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఉమారాణి(జాయింట్ సెక్రెటరీ) బూరుగుపల్లి, కే వసుంధర (కొత్తపల్లి) ఈసీ మెంబర్ గా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ద్రావణ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూదరి నరేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నాగరాజు, శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సుమన్, సత్యనారాయణ, ఈసీ మెంబర్ మధు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమౌళి పాల్గొన్నారు

# కీసర గుట్ట బ్ర హ్మోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఫిబ్రవరి.21)జనసముద్రం న్యూస్
కీసర గుట్టలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రామలింగేశ్వరస్వామిఆలయంలోజరిగేబ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,దేవాలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శుక్రవారం రోజున ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు.

ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాడి అంజి రెడ్డి,పౌండర్ ట్రస్టీ సభ్యులు తటాకం రమేష్ శర్మ మరియు తటాకం ఉమాపతి శర్మ మరియు తటాకం వెంకటేష్ శర్మ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు జూపల్లి సాయిలు,
మొరుగు ముత్యాలు మరియు నల్ల మధుసూదన్ రెడ్డి,రెడ్డబోయినప్రవీణ్ముదిరాజ్,కందాడిరాజిరెడ్డి,శ్యామ ల అమరేందర్,దుండిగళ్ళ దుర్గా ప్రసాద్ గౌడ్,నల్లోల కుమార్,సగ్గు అనిత,రాపోలు శంకరయ్య,పాముకుంట ప్రభాకర్ గౌడ్,కే.కృష్ణా రెడ్డి మరియు కీసర మాజీ ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ,యువ నాయకులు భాను శర్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



చిన్న శంకరంపేట మండలం
జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 21 మెదక్ జిల్లా:
చిన్న శంకరంపేట మండలంలోని గజగట్లపల్లి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి పుష్ప వేణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలోకి విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ప్రతి ఒక్క ఉపద్యుని బాధ్యత అని, నిర్లక్ష్యం వహించకూడదని ఆమె సూచించారు. విద్యార్థులకు తెలుగు ఆంగ్లం గణితం పై పట్టు సాధించే విధంగా బోధించాలన్నారు.

# మండల పరిధిలో పలు శుభకార్యాలకు హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఫిబ్రవరి 21,, మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు రాంబాబు రమాదేవి దంపతుల గారాల పట్టి చిరంజీవి మాళవిక అన్నప్రాసన కార్యక్రమానికి హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ ఏఎంసి వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు ఏఎంసీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బానావత్ రమణా నాయక్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ఆత్మ కమిటీ డైరెక్టర్లు లు అల్లడి గోపాలరావు ఆదిమూలం శ్రీనివాసరావు ఓబుల లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు బండారు నరసింహారావు చెరుకూరి సురేష్ దర్శి కృష్ణ లాలు గోపి మైలవరపు చక్రి తదితరులు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు

# పేదలకు, వృధులకు కంటి చూపును ప్రసాదిస్తున్న శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21 :
మానుకోట జిల్లా కేంద్రంలో గల తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు అయి కొన్ని నెలలు గడుస్తున్నా సందర్భంగా శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్. గత కొన్ని రోజుల క్రితం గంగారం మండల కేంద్రంలో మెగా క్యాంప్ నిర్వహించి మంత్రి సీతక్క, మానుకోట జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మన్ననలు పొందారు. ఈ సందర్భంగా శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, భేరా సొసైటీ చైర్మన్, లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించారు. శుక్రవారం రోజు 12 మందికి ఉచిత ఆపరేషన్లు చేసి, శుక్లాలను తొలగించి వారికి నూతనంగా కంటిలో అద్దాలను అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, భేరా సొసైటీ చైర్మన్, లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ పేదవారికి ఉచితంగా పేదవారికి ఆపరేషన్లు చేయాలని, హైదరాబాద్ నుండి వచ్చి మహబూబాబాద్ జిల్లాలో హాస్పిటల్ ఏర్పాటు చేసి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్నాను. మానుకోట జిల్లా కాకుండా ఏ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు అయినా ఉచితంగా ఆపరేషన్లు చేసి పంపించడమే మా హాస్పిటల్ ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ అయిన రోగుల సహాయకులు మాట్లాడుతూ పేదవారికి చూపుని ప్రసాదిస్తున్న శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ యజమానియానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమంలో శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, భేరా సొసైటీ చైర్మన్ లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, మేనేజర్ ధారావత్ బాలు నాయక్, నేత్ర వైద్య సహాయకులు బానోతు లక్ష్మణ్, అంగోత్ అఖిల్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, ఆపరేషన్ థియేటర్ సహాయకులు జాటోత్ రాజశేఖర్, వాంకుడోత్ వెన్నెల, దివ్య, సానియా మరియు శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# నూతన బోరు మోటర్ కు ఉప్పల వెంకటేష్ సహకారం



జనసముద్రం న్యూస్ ప్రతినిధి పి శ్రీనివాస్: రాంపూర్ గ్రామంలోని వాటర్ ఫిల్టర్ అనేకసార్లు రిపేర్ అవడం వల్ల ఊరిలో ఉన్న జనాలకు ఫిల్టర్ వాటర్ చాలా ఇబ్బందికరంగా మారింది అని ఈ యొక్క విషయాన్ని మాజీ జడ్పిటిసి. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్. దృష్టికి రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ విషయంపై ఉప్పల వెంకటేష్ తక్షణమే స్పందించి కొత్త ఫిల్టర్ వాటర్ కులి సంబంధించి కొత్త మోటార్ మరియు పరికరాలు ఇప్పించడం జరిగింది. రాంపూర్ గ్రామానికి కొత్త మోటర్ మరియు పరికరాలు ఇప్పించినందుకు వెంకటేష్ కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని రాంపూర్ గ్రామ ప్రజలుహర్షంవ్యక్తంచేస్తూధన్యవాదములుతెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య. మాజీ సర్పంచ్ మన్నెమ్మ యాదయ్య, మాజీ ఆలయ చైర్మన్ శ్రీశైలం యాదవ్. మాజీ వార్డు మెంబర్ మీసాల ఆంజనేయులు. రాంపూర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సప్పిడి ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలుని కలిసిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఫిబ్రవరి. 21)జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాల లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసిన ఘట్కేసర్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మునిసిపల్ లో 95% పూర్తి అయిన కుల గణన సర్వే అన్నారు.ఇంకా 5% కూడా ప్రజలు ఇండ్లలో లేకపోడవడం వలన అవలేదు అని,అసంపూర్తి సర్వే కాదు పూర్తి స్థాయి సర్వే నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను పూర్తి స్థాయిలో నిర్వహించి క్షేత్ర స్థాయిలో వివరాలను పొందుపరచలని కుల గణన పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ కేవలం ఎన్నికలలో పోరాడే రాజకీయపార్టీకాదు.రాజ్యాంగంలోపొందుపరచబడి న న్యాయం,స్వేచ్ఛ మరియు సమానత్వం యొక్క వాగ్దానం వైపు భారతదేశ ప్రజలందరినీ కలిపే ఉద్యమం కూడా ఇది.భారతదేశం ఈ ప్రయాణంలో పురోగమిస్తున్న కొద్దీ,మన సమాజం మారిపోయింది మరియుసహజంగానే,సమాజంమరియురాజకీయా లు ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా మారాయి.

ఈ ప్రక్రియలోని ప్రతి అడుగులోనూ,సమాజ అవసరాలను అర్థం చేసుకోవడంలో మరియు భారతదేశంగాంధీ,నెహ్రూ,అంబేద్కర్,పటేల్మరియు ఆజాద్ మార్గంలోనే ఉండేలా చూసుకోవడానికి అవసరమైన రాజకీయ పనిని గుర్తించడంలో భారత జాతీయ కాంగ్రెస్ పాత్ర పోషించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ కడుపోలా మల్లేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్,బీసీ సెల్ అధ్యక్షులు గాజుల వీరేందర్ యాదవ్,మైనార్టీ అధ్యక్షులు ఫరూక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ్రెడ్డి,యూత్వైస్ ప్రెసిడెంట్ రఫిక్,నాయకులు సిరాజ్,ఖయ్యూం,బాబు,కడుపోలా రాజు,మేకల సునీల్ కుమార్,ఫాయుమ్ తదితరులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే 2025 డైరీ ఆవిష్కరణ

చిగురు మామిడి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21: మండలంలోని సుందరగిరి శ్రీ కోరమీసా లక్ష్మీనరసింహ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం 11 గంటలకు టి యు డబ్ల్యూ జే 2025 మీడియా డైరీ లను ఆలయ అర్చకులు శేషం నరసింహ చార్యులు డైరీలకు పూజలు చేసి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేరుపోతుల వెంకటస్వామి (ఆంధ్రజ్యోతి) రిపోర్టర్ ఆంటీ అటాక్స్ కరీంనగర్ జిల్లా కో కన్వీనర్, ప్రకాష్ (నమస్తే తెలంగాణ) రిపోర్టర్ స్టేట్ హౌసింగ్ కమిటీ మెంబర్, పత్తేం రమేష్ పటేల్ (పి ఆర్ పి న్యూస్ ఛానల్ సీఈవో) టి యు డబ్ల్యూ జే (ఐజేయు) చిగురుమామిడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు (మన తెలంగాణ) రిపోర్టర్, గాదె రఘునాథ్ రెడ్డి (ఆంధ్రప్రభ) రిపోర్టర్, శేషం నరసింహ చారి (మనం) రిపోర్టర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిగురుమామిడి, జేరుపోతుల సదానందం (సూర్య) రిపోర్టర్, నగేష్ మైత్రి ఛానల్, పత్తేం శ్రీనివాస్ (మన తెలంగాణ) రిపోర్టర్, రంజిత్ కుమార్ (ప్రజా జ్యోతి) రిపోర్టర్, ఎనగందుల అశోక్ రిపోర్టర్, సుంకే సుధాకర్ రిపోర్టర్, అజయ్ కుమార్ రిపోర్టర్, సాయి చరణ్రిపోర్టర్,నాంపల్లిసురేష్(లడ్డు)(జనసముద్రంన్యూస్) రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు.



# వాత్సల్య ఫార్మసీ కళాశాల లో ఘనంగా స్వాగత ఉత్సవాలు







జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ౧–
వాత్సల్య ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ శ్రీ దరిపల్లి నవీన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ వారిలో ఉండే భయాన్ని తొలగించి వారికి మార్గదర్శకులుగా ఉండాలని కోరారు ప్రతి విద్యార్థిలో ఏదో ఒక టాలెంటు ఉంటుందని దానిని ఉపయోగించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. కళాశాల చైర్మన్ శ్రీ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని, ప్రతి విద్యార్థిలోను ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని, వారి యొక్క సృజనాత్మకత ను వెలికితీయడానికి వాత్సల్య కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. తదనంతరం కళాశాల ట్రెజరర్ శ్రీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వాత్సల్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారని, ఈ సంవత్సరం విద్యార్థులను కూడా విదేశాలు పంపించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని, స్వాగత వేడుకల సందర్భంగావిద్యార్థులకుశుభాకాంక్షలుతెలియజేశారు.

మా కళాశాలలో చదివే విద్యార్థులకు ఉద్యోగాలను ఇప్పించుటకు మా కళాశాల ఎప్పటికీ ముందు ఉంటుందని చెప్పారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. మిస్ రోజెస్ మిస్సెస్ రోజెస్ ఈ స్వాగత వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు తమ ఆటపాటలతో ఆహుతులను అలరించినారు. గాయకుడు మధుకర్ పాట ఎంతో మధురంగా పాడి అందరికీ ఉత్తేజాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య ఫార్మసీ ప్రొఫెసర్ శ్రీధర్ బాబు, ఫార్మాసూటికల్ అనాలసిస్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అవిరె%శీ%ద్ల సునీల్, ఫార్మాసోటిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ బల్ల భవాని, వాత్సల్య బి.ఫార్మసీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు సంయుక్త , మనీషా,నరేందర్ రెడ్డి, నర్మద, జి.వెంకటేష్, ప్రిన్సిపాల్ వెంకట సురేష్ వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.వి.రెడ్డి వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ గొల్లపెల్లి సురేష్, ప్రగతి, నిఖిల, పరమేశ్వరి, గోపాలకృష్ణ, రేఖ, నాగమల్లేష్, సుబ్బురు ఆంజనేయ మిత్ర మరియు వాత్సల్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సంస్కృతిక కార్యక్రమాలతోఅలరించికార్యక్రమాన్నివిజయవంతం చేశారు.

# శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే కి ఆహ్వానం

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని ఈరోజు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఈరోజు ఆహ్వానించడం జరిగింది ఈరోజు ఆహ్వాన పత్రికను గౌరవ శాసనసభ్యులు కి అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇతర ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు అందరికీ కలిసి అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు నరాల జంగయ్య యాదవ్, సోమ రవీందర్ రెడ్డి, కాల్య స్వాతి, నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అవేస్ చిస్తీ, పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ కూర వెంకటేష్ దేవరకొండ నరసింహ చారి బెండ శ్రీకాంత్, తాడూరి నరసింహ, పోకల యాదగిరి, గుర్రాల శ్రీనివాస్, కూర శివ, మంద యాదగిరి, కానుగంటి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కీసర గుట్ట బ్రహ్మోత్సవాలకు మంత్రికి మరియు పిసిసి అధ్యక్షులకు ఆహ్వానం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఫిబ్రవరి. 21) జనసముద్రం న్యూస్
కీసర గుట్టలో శివరాత్రి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ టిపిసిసి ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ కి మరియు పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి వారి నివాసంలో కలిసి ఆహ్వానించారు.మంత్రివర్యులను,పిసిసి అధ్యక్షులను కలిసిన వారిలో కీసర గుట్ట చైర్మన్ తాటకం నారాయణ శర్మ,టెంపుల్ డైరెక్టర్లు ఉన్నారు.





# స్వర్ణగిరి శ్రీరామ్ శ్రీమన్నారాయణ బ్రహ్మోత్సవాల

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
స్వర్ణగిరి బ్రహ్మో త్సవాలలో భాగంగా ఈ రోజు ఉదయంఆలయంలోనియాగశాలలో చతుస్థానార్చన, హెూమములు నిర్వహించారు..
అలాగే దివ్యదేశ బహుమాన సమర్పణ లో భాగంగా నరసింహ స్వామి అవతరించిన క్షేత్రం నవ నరసింహులు ఒకే చోట దర్శనమిచ్చే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అహెూబిల క్షేత్రం నుండి నరసింహ స్వామి ధరించిన మాల చందనం పట్టువస్త్రాలను ఆలయ ప్రధానార్చకులు శ్రీమాన్ కిడాంబి మధుసూదన్ తీసుకువొచ్చి స్వర్ణగిరి దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త శ్రీమాన్ మానేపల్లి రామారావు స్థానాచార్యులు శ్రీ మాన్ శ్రవణాచార్యుల చేతుల మీదుగాస్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరునికి సమర్పించారు. పై కార్యక్రమం లో శ్రీవిల్లిపుత్తూరు ఆండాల్ మనవాళ మహాముని మఠం పీఠాధిపతి శ్రీ శఠగోప



రామానుజ జీయర్ స్వామి వాసారు పాల్గొని తమ మంగళశాసనములను అనుగ్రహించారు.
అలాగే ఆలయంలోని ఇష్టి యాగశాలలో లక్ష్మి నారాయణ హావనమును నిర్వహించారు..
నిత్య పూర్ణహుతితో హెూమ ఫలమును స్వామికి



సమర్పించారు. అనంతరంస్వామికితిరుమాడవీధుల లో పల్లకి సేవ నిర్వహించారు... పై కార్యక్రమాలలో ఆలయ వ్యవస్థాపకులు శ్రీమాన్ మానేపల్లి రామారావు మానేపల్లి మురళి కృష్ణ దంపతులు పాల్గొన్నారు.

# ప్రెసిడెంట్ హైస్కూల్లో పిల్లలకు పౌష్టికాహారము తల్లిదండ్రులకు అవగాహన సదస్సు







జనసముద్రం న్యూస్ ప్రతినిది:
బోనగిరి పట్టణంలోని. ఆర్ బి నగర్. ప్రెసిడెన్సి విద్యాలయంలో.. విద్యార్థి తల్లిదండ్రులకు జరిగిన.. పౌష్టిక ఆహారం. మరియు ఆరోగ్య ఎదుగుదల గురించి. విద్యార్థుల తల్లులు.. అవగాహన కార్యక్రమంలోముఖ్యఅతిథిగా.. ఉమ్మడి నల్గొండ జిల్లా. పరిషత్. మాజీ ప్రణాళిక బోర్డు మెంబర్ టి పి సి సిడెలిగేట్. తంగేళ్లపల్లి రవికుమార్. ప్రసంగిస్తూ. రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నన్ను పిలిచినందుకు కాలేజీ యజమానియానికి స్కూల్ యాజమాన్యానికి స్కూల్ కరెస్పాండెంట్ సుహాసిని గారికి తర్వాత జయలక్ష్మి మేడం గారికి జయపాల్ రెడ్డి గారికి మిగతా ఉపాధ్యాయ బృందానికి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెసిడెంట్ స్కూల్ విద్యార్థులకు వారి తల్లులకు ఈ పోషక ఆరం మీద న్యూట్రిషన్ ఫుడ్ ను స్కూల్ పిల్లలకు చిన్న విద్యార్థులకు అందిస్తే వాళ్లకు ఆరోగ్యకరంగా ఉంటదని ఏర్పాటు చేసి కార్యక్రమానికి విచ్చేసిన నాతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ కూడా పేర్కొన్న ధన్యవాదాలు ముఖ్యంగా ఈ స్కూలు యజమానియాని గాని కాలేజీ ఉపాధ్యాయ బృందానికి తెలియ చేసిందంటే ఈ ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతం ఈ స్కూల్ పిల్లలకు సంబంధించి ప్రైవేట్ స్కూలు అయినప్పటికీ కాలేజీ ఫీజులు తగ్గించి తీసుకోవాలి నాణ్యమైన విద్యను అందించాలి అని చెప్పడం జరిగినది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న.. మైనార్టీ రాష్ట్ర నాయకులు.. తాహెర్ . మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్.. సయ్యద్ ముల్తానీషా (ముత్తు). బండి దానయ్య.. నాయకులు కూర శివ. మాటూరు కృష్ణ మాచర్ల వినయ్.. బస్తీ వాస్తవ్యులు పాల్గొన్నారు

# సేవే పరమావధిగా మీ ముందుకు వస్తున్న ఆలోచించండి ఆశీర్వదించండి

# ట్రస్మా బలపరిచిన స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు







ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 21
విద్యను వ్యాపారం చేయలేదని సర్వీస్ చేస్తున్నానని మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. శుక్రవారం రోజు సిద్దిపేట ప్రెస్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు దేశంలో పలు రాష్ట్రాలకు చెందిన ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు తన గెలుపు కోసం వివిధ ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని నిస్వార్థంగా సేవ చేయలేరన్నారు పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని వేలకోట్ల సంపాదించే కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి పార్టీలో కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుతా లేదన్నారు తనను గెలిపిస్తే 6 సంవత్సరాలలో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగా కోచింగ్ ఇచ్చి పట్టభద్రుల అభివృద్ధికి దోహదపడతానని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు వేల కోట్ల రూపాయలతో ఎన్నికలకువస్తున్నారనిపట్టబద్రులుఆలోచించాలన్నారు పట్టభద్రులను ఓటు అడిగే నైతిక విలువ లేని వారు కూడా ఈరోజు ఓట్లు అంటూ వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కయని అన్నారు 272 మండలాలు తిరిగిన వ్యక్తి తానని ప్రతి వారి సమస్యను తెలుసుకున్నానని ముఖ్యంగా జూనియర్ లాయర్లకు స్టైఫండ్ ఇచ్చేలా కృషి చేస్తానని ప్రైవేట్ టీచర్లకు ఐదు లక్షల ఆరోగ్య భీమా ఐదు లక్షల ఇన్సూరెన్స్ వచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని ఇప్పుడు రియంబర్స్మెంట్ రాక చాలామందివిద్యార్థులుచదువునుకొనసాగించలేకపోతున్నారని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్ లకు సంబంధించిన నిధులు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ముఖ్యంగా పత్రిక సోదరులకు ఇస్తానన్న హామీలు కూడా తుంగలో తొక్కారని తనను అధిక మెజారిటీతో గెలిపిస్తే పత్రిక విలేకరులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కావచ్చు వాళ్ళ పిల్లల చదువుల్లో రాయితీలను కావచ్చు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఉన్న డబ్బును కాపాడడానికి ఆస్తులు పెంచుకోవడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని సేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని ఆశీర్వదించండి అని అన్నారు ఈ ఎలక్షన్లు ముఖ్యంగా కామన్ మ్యాన్ కు కార్పొరేట్ మ్యానుకు మధ్య జరుగుతుందని అన్నారు. పార్టీలను చూసి గాని కులాలను చూసి గాని ఓట్లు వేయకండి సేవా గుణం ఉన్న వ్యక్తిని నేనని అన్నారు.
కొంతమంది వ్యక్తుల వల్ల రాజకీయాలంటేనే డబ్బు అనే అభిప్రాయం ప్రజల్లో నాటుకుపోయిందని దీన్ని మార్చడానికి తాను ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వందలాది ట్రస్మా సంఘంలోని పాఠశాలలన్నీ తనకు మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు గత కరోనా సమయంలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు 25 కిలోల బియ్యం రెండు వేల రూపాయల నగదు ప్రభుత్వం నుండి తాను ఇప్పించిన విషయం ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు మరిచిపోలేదని ఎక్కడికి వెళ్లినా తనకు గుర్తు చేస్తున్నారని చేసిన మేలు గుర్తుంచుకుంటామని చెబుతున్నారని అన్నారు. స్వచ్ఛమైన రాజకీయాలకు ఆరోగ్యకరమైన కోటికి చిరునామాగా నేనున్నానని పట్టభద్రుడు నమ్మకంతో గెలిపించాలని కోరారు. సిద్దిపేటలోని వివిధ పాఠశాలలోని పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ట్రస్మా అధ్యక్షులు నాగిని నరసింహారెడ్డి, ట్రెజరరీ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుభాష్, శైలేందర్ జిల్లా ఉపాధ్యక్షులు,కే నారాయణరెడ్డి రాష్ట్ర సలహాదారు మరియు ట్రస్మా భాద్యులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇరువురి పై కేసు నమోదు

జనసముద్రంన్యూస్ 21 ఫిబ్రవరి
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
తేదీ: 21/02/2025 రోజున ఉదయం 07:30 గంటలకి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జమ్మికుంట (టౌన్) వరంగంటిరవిపెట్రోలింగ్చేయుచుండగాజమ్మికుంట ఫ్లైఓవర్ కొత్తపల్లి దగ్గరికి చేరుకునేసరికి ట్రాక్టర్ నంబర్ టి.యస్-02-యుసి-8964 నెంబర్ గల ట్రాక్టర్ లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రాచపల్లి రాజు తండ్రి: రాజయ్య వయసు: 28 కులము మాదిగ గ్రామం: శంభునిపల్లి మరియు రాచపల్లి కుమారస్వామి తండ్రి: రామస్వామి, వయసు:40కులము: మాదిగ, గ్రామం: విలాసాగర్ అను వారు ఎలాంటి పర్మిషన్ పేపర్లు లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. వరంగంటి రవి తెలిపారు.



# పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం : గోడిశాల రామనాథం



జనసముద్రం న్యూస్, పినపాక, ఫిబ్రవరి 21.
అబద్ధపు మాటలతో, అసత్య ప్రచారపు పునాదులపై కాంగ్రెస్ పార్టీని విమర్శించాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీకి మైలేజీ వస్తుందనుకోవటం వారి మూర?త్వమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అబద్ధపు ప్రచారాలు చేస్తూనే బీఆర్ఎస్ పార్టీ అంతమవుతుందని, కాంగ్రెస్ పార్టీ నాయకులని ఏకతాటి పై నడిపించే నిజమైన నాయకుడు పినపాక ఎమ్మెల్యే పాయం అన్నారు. పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం పైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అబద్ధాలు మాట్లాడితే అవి నిజం కావు అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే ఉంది అని తెలిపారు. గ్రామాలలో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ వేయదని చెప్పినా టీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ప్రభుత్వం బోనస్ ఇవ్వగా బీఆర్ఎస్ నాయకులు ముఖం చాటేసారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చినమైన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని, బీసీలకు 42% రిజర్వేషన్లు ప్రకటిస్తారన్న ప్రభుత్వం ఆ మాటకు కట్టుబడి ఉందన్నారు. పాయమంటే పినపాక నియోజకవర్గానికి అభయమన్నారు. రాష్ట్రంలో దృతరాష్ట్ర పాలన అంతమై రామరాజ్య పాలన ప్రజాపాలన నడుస్తుందని,బిఆర్ఎస్ నాయకులకు, మాజీ ఎమ్మెల్యే రేగా కు అది కనిపించడం లేదా అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలనీలలో పర్యటించి కులగణన సర్వే చేసి వివరాలను సేకరించిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి. 21)
జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ:-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనలో భాగంగా పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో కులగణన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మీ పాల్గొన్నారు. అనంతరం కాలనీలలో పర్యటించి గతంలో సర్వేలో పాల్గోనని వారి ఇండ్లకు వెళ్ళి సర్వే చేసి వివరాలను వ్రాసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్ధం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram